ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీ వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ : 9440897445, 8074636674

శనివారం 01-11 -2025 | సంపుటి: 27 సంచిక: 194
Saturday 01- 11- 2025 | Vol.No 27 Issue No .194
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA
www.visionandhra.in

# చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



గాంధీనగర్,అక్టోబర్31 : చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం.

మిగతా 2లో..

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు



హైదరాబాద్,అక్టోబర్31 : తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియ చేశారు.మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని



మిగతా 2లో..

# మొంథా తుఫాన్‌తో 12 జిల్లాల్లో ప్రభావం

- అధికారుల్లో సమన్వయ లోపం
- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల పరిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుక మేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష






హనుమకొండ,అక్టోబర్31 : 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టు కోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శు

మిగతా 2లో..

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధులు విడుదల చేస్తూ డిప్యూటి సిఎం భట్టి ఆదేశం



హైదరాబాద్,అక్టోబర్31 :తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్ అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల

మిగతా 2లో..

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

హైదరాబాద్,అక్టోబర్31 : తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది.

మిగతా 2లో..

# ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్



హైదరాబాద్,అక్టోబర్31 : మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని

మిగతా 2లో..

# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి

- సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే
- నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి
- రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం
- సిఆర్‌డిఎపై సమీక్షలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,అక్టోబర్31 : రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు

మిగతా 2లో..

# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

- కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుకు పవన్ ఆదేశం



అమరావతి,అక్టోబర్31 : మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశర చేశారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి

మిగతా 2లో..

# తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్,అక్టోబర్31 : తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

మొదటిపేజీ తరువాయి..

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో



చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

# చరిత్ర సృష్టిద్దాం రండి

నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక



నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వురుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి

పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశ మవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజ ధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయిం చలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతు న్నారని.. ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

# మొంథా తుఫాన్‌తో 12 జిల్లాల్లో ప్రభావం





క్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

## వరదలో కొట్టుకుపోయిన యువతి మృతదేహం లభ్యం

### కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు

జనగామ,అక్టోబర్31 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్‌తో సహా నీటిలో కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

## బీజపూర్ జాతీయ రహదారికి అడ్డంకులు తొలగింపు - త్వరలో పనుల ప్రారంభం

### - ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, కాలే యాదయ్య

చేవెళ్ల,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): బీజపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న కోర్టు కేసులు తొలగిపోవడంతో రహదారి పనులు తక్షణమే ప్రారంభం కానున్నాయని పరిగి ఎమ్మెల్యే డా.టి. రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు రూ.1,000 కోట్ల వ్యయంతో అప్పా జంక్షన్ నుండి మన్నేగూడ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై పర్యావరణ ప్రేమికులు గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నైలో దాఖలు చేసిన కేసును తాజాగా విచారించిన కోర్టు, నేషనల్ హైవే అథారిటీ సమర్పించిన వివరాలను పరిశీలించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న 950 చెట్లలో కేవలం 150 చెట్లను మాత్రమే తొలగించి, వాటికి ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని నిర్ణయించిందని చెప్పారు. పిటిషనర్లు ఈ నిర్ణయాన్ని అంగీకరించడంతో, కోర్టు ముందు అమలులో ఉన్న స్టే ఆర్డర్ ఎత్తివేసిందని తెలిపారు. ఫలితంగా, హైవే పనులు ప్రారంభించడానికి మార్గం సుగమమైందన్నారు. ఈ పరిణామాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే నేషనల్ హైవే అధికారులను పనులు ప్రారంభించేందుకు ఆదేశించారని చెప్పారు. నేటి నుంచే హైవే పనులు నిర్విరామంగా కొనసాగుతాయని, వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు చర్యలు



తీసుకుంటామని ఎమ్మెల్యేలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోయారని, రహదారి విస్తరణతో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్, హం పథకం ద్వారా ప్రతి గ్రామంలో బీట్ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి (డివిఆర్), డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మాజీ సర్పంచులు ధవలగారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మహమ్మద్ ఖదీర్ హుస్సేన్, బుర్ల మహేష్, మహేందర్, నర్సింలు, ఇతర కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

## తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## తిరుమలలో మరోమారు చిరుత కలకలం

### అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక



తిరుమల,అక్టోబర్31 : తిరుమలలో మరోమారు చిరుత కలకలం రేపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శ్రీనివాసమంగాపురం నుంచి తిరుమలకు వెళ్లే మార్గంలో ఇది కనిపించింది. 150వ మెట్టు వద్ద రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భక్తులు కేకలు వేశారు. సులభ్ కార్మికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. చిరుత సంచారం ఉన్నట్లు నిర్ధారించారు. భద్రతా చర్యల్లో భాగంగా 800వ మెట్టు వద్ద, శ్రీవారి మెట్టు ప్రారంభ ప్రాంతంలో భక్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం భక్తులను 100-150 మందిని గుంపులుగా మాత్రమే అనుమతిస్తున్నారు. అటవీ అధికారులు చిరుతను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. సిబ్బందితో సమన్వయం చేసుకుని మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరాలని సూచించారు. చిన్నపిల్లలను చేత పట్టుకొని వెళ్లాలన్నారు.

# సభ్య సమాజం తలదించుకునేలా...!

**మరో కొడుకుతో సంసారం కోసం కోడలిపై ఒత్తిడి**
**ఇంట్లోనే నిర్బంధించి చిత్రహింసలు**
**పోలీసుల రంగప్రవేశంతో గుట్టు బట్టబయలు**

ఏలూరు,అక్టోబర్31 : సభ్యసమాజం తలదించుకునేలా చేసిందో కుటుంబం. భార్యా, భర్తల బంధానికి విలువ లేదా అని అనిపించేలా వ్యవహరించింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఓ మహిళను అత్తింటి వాళ్లు వేధించిన తీరు తెలిస్తే మాత్రం షాక్ అవ్వాల్సిందే. జంగారెడ్డిగూడెంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. భర్త సోదరుడిని సుఖ పెట్టాలని వివాహితను అత్తామామలు, తోడికోడలు వేధింపులకు గురిచేసారు. రెండేళ్ల క్రితం రంజిత్ కుమార్ అనే వ్యక్తితో మహిళకు వివాహం జరిగింది. వీరికి ఏడాది కొడుకు ఉన్నాడు. అయితే గత కొన్ని రోజులు ఓ విషయంపై అత్తమామలతో పాటు తోటి కోడలు కూడా మహిళను చిత్రహింసలు పెడుతున్నారు. భర్త సోదరిడితో మరొక వారసుడికి జన్మనివ్వాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న పరిస్థితి. అయితే ఇందుకు వివాహిత ఒప్పుకోలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అత్తింటి వాళ్లు.. వివాహితను దాదాపు 10 రోజులు గదిలో నిర్బంధించారు. మహిళతో పాటు ఏడాది కొడుకును కూడా గదిలో బంధించారు. బంధించిన గదికి కరెంట్ , బాత్రూమ్, త్రాగు నీరు , తిండి లేకుండా అత్తంటి వారు అతి దారుణంగా ప్రవర్తించారు. మహిళకు జరుగుతున్న అన్యాయంపై హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ చైర్ పర్సన్ మండెం లక్ష్మి, సభ్యులకు సమాచారం అందింది. బాధితురాలికి మద్దతు తెలుపుతూ ఇంటి ముందు మహిళా సంఘాలు టెంట్ వేసి నిరసనకు దిగాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కుటుంబసభ్యులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తుపాన్ గురించి మాట్లాడే అర్హత లేదు

### విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరగడం కాదు

### జగన్‌కు ఘాటు సమాధానం ఇచ్చిన మంత్రి గొట్టిపాటి

అమరావతి,అక్టోబర్31 : మొంథా తుఫాన్ బాధితుల గురించి మాట్లాడే.. అర్హత మాజీ సీఎం జగన్‌కు లేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. విపత్తు పరిశీలన అంటే రెడ్ కార్పెట్ వేసుకుని తిరిగిన జగన్‌కు ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. తుఫాను వల్ల పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరగలేదన్నది జగన్ బాదేమో అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు విద్యుత్ శాఖ అప్రమత్తమైందని గొట్టిపాటి తెలిపారు. తుఫాన్ సమయంలో ఏ ఒక్కరికీ ప్రాణ నష్టం జరగకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దాదాపు 1500 మంది విద్యుత్ శాఖ సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రభావిత ప్రాంతాలకు పంపించినట్లు పేర్కొన్నారు. నష్టం జరిగిన 24 గంటల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించామని తెలిపారు. దాదాపు 13వేల విద్యుత్ స్తంభాలు, 3 వేల కిలోమీటర్లు మేర కండక్టర్లు, 3 వేల మేర ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయని మంత్రి వెల్లడించారు. వ్యవసాయ, ఆక్వాకు సంబంధించి వాలిపోయిన విద్యుత్ స్తంభాలు వంటివి మరో 48 గంటల్లో పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి రవికుమార్ తెలిపారు. కొన్ని చోట్ల గాలుల వేగం ఎక్కువగా ఉన్నందునే విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు చెప్పారు. తుఫాన్ సమయంలో విద్యుత్ సిబ్బంది కూడా ప్రాణాలు పణంగా పెట్టి నిర్విరామంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు ప్రతీ ఒక్క విద్యుత్ సిబ్బందికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు.

# సంపాదకీయం

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం !

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి.. ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మెంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుపాన్ తీరం దాటిన తెలలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ ఆడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే.. ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నస్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి. తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

## నవంబర్ 4 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవాలు



హైదరాబాద్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : దేశవ్యాపిత జర్నలిస్టుల హక్కుల ఉద్యమంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) 75వ వార్షికోత్సవాలు (వజ్రోత్సవాలు) నవంబర్ 4వ తేదీ నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జరపాలని నిర్ణయించినట్లు ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా కమిటీలు ఈ ఉత్సవాలను ఘనంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన తొలి జర్నలిస్టుల యూనియన్ గా ప్రసిద్ధిగాంచిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ స్థాపించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా జర్నలిస్టులకు, ఇతర మీడియా సంస్థల ఉద్యోగులకు వారు వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంఘం చరిత్ర, సుదీర్ఘ పోరాటాలు వాటి ఫలితాలను ఈ తరం జర్నలిస్టులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. జర్నలిస్టుల హక్కులు పూర్తిగా రక్షించబడాలని కోరు కుంటూ, ఈ ప్రతిష్టాత్మకమైన సంఘం పోరాట లక్ష్యాలను, స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకుపోవాలని వారు జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. పాత్రికేయులు చురుకుగా, వ్యవస్థీకృతంగా ఉంటేనే సురక్షితమైన వాతావరణంలో జర్నలిజం వృత్తిని కొనసాగించగలరని, అందుకు సంఘటితంగా ముందుకువెళ్ళేందుకు సమిష్టి సహకారం కొనసాగించాలని కోరారు. ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించి జర్నలిస్టుల హక్కుల సాధనకు, సమస్యలపై జరగబోయే పోరాటాలకు పునరంకితం కావాలని వారు పిలుపునిచ్చారు.

## కాణిపాకం దేవస్థానానికి టెండర్ల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం - 1,97,65,308/- రూపాయలు



కాణిపాకం, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామివారిని దేవస్థానం ఆస్థాన మండపం నందు ఈరోజు నిర్వహించిన ఆన్లైన్ టెండర్లు, సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలాల ద్వారా వచ్చిన ఆదాయ వివరములు : 1, పాలాభిషేకముకు పాలు విక్రయించుకుని లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాల పరిమితి) 9,31,000/- రూపాయలు, 2, కొబ్బరి చిప్పలు పోగుచేసుకుని లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాల పరిమితి) 69,00,309/- రూపాయలు, 3, నేతి దీపాలు విక్రయించుకుని లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాల పరిమితి) 68,00,999/- 4, 2026 సంవత్సరం క్యాలెండర్లు ముద్రించి విక్రయించుకుని లైసెన్స్ హక్కు (5 నెలల కాలపరిమితి) 38,00,000/- రూపాయలు, 5, విగ్నేశ్వర కళ్యాణ మండపం దగ్గర బంకు నిర్వహించుకుని లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాలపరిమితి) 4,23,000/- 6, శివాలయం ముందర బంకు నిర్వహించుకుని లైసెన్స్ హక్కు (1 సంవత్సరం కాల పరిమితి) 9,10,000/- రూపాయలు, ఈరోజు నిర్వహించిన టెండర్ల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం - 1,97,65,308/- రూపాయలు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఈఓ లు ప్రసాద్, రవీంద్రబాబు, ఎస్ వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్ బాల రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కట్టమంచి - సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్ శుక్రవారం చిత్తూరు నగర పాలక పరిధిలోని కట్టమంచి–సాంబయ్య కండ్రిగ బైపాస్ రోడ్డు పనులను తనిఖీ చేశారు. పనులను వేగవంతం చేయాలని, కరెంట్ పోల్స్‌ను వెంటనే మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీనగర్ కాలనీలో డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి. నరసింహ ప్రసాద్‌కు సూచించారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు చిత్తూరు పట్టణము నందు ఐక్యతా పరుగు (రన్ ఫర్ యూనియన్) నిర్వహించిన చిత్తూరు జిల్లా పోలీసులు

**స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హెూంమంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశార**

**జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్.**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన చిత్తూరు జిల్లా పోలీసులు.**

**జాతీయ ఏక్తా దివస్ వేడుకలు...**

**ఐక్యతా పరుగు నిర్వహణ.**




చిత్తూరు, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : సుమారు 250 మంది విధ్యార్థిని విద్యార్థులతో మరియు పోలీసు అధికారులు, సిబ్బందితో ఐక్యతా పరుగు నిర్వహించిన జిల్లా పోలీసులు. ఈ సందర్బముగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హెూంమంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటామని, విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయమని, బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్లాక దేశ రక్షణ, సమగ్రత కోసం ఆయన ఎంతో కృషి చేశారని, అందుకే ఆయనకు ఉక్కుమనిషి అనే గుర్తింపు వచ్చిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు అమోఘమని, స్ఫూర్తిదాయకమని భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పటేల్ ఉప ప్రధానమంత్రి అయ్యారని, దీంతోపాటు హెూంశాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అప్పట్లో రాజుల పాలనలో ఉండే కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాలను దేశంలో కలిపేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించి సమగ్ర భారతదేశానికి పటేల్ తుది రూపు ఇచ్చారు. సుమారు 550కి పైగా స్వతంత్ర్య రాజ్యాలను భారత్‌లో కలిపి ఐక్య భారత్ నిర్మాణానికి అలుపెరగని కృషి చేశారు. భిన్న జాతులు, భాషలు, భౌగోళిక పరిస్థితులు ఉన్నా భారత దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. హెూంమంత్రిగా శాంతిభద్రతలను పరిరక్షించి అసలైన లౌకిక దేశాన్ని పునర్నిర్మించారని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బందిలో ఐక్యతాభావం పెంపొందేలా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్ధులు మరియు ప్రజలు అందరిచే అడిషనల్ ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. భారత జాతిని ఐక్యం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన భారత ఉక్కు మనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని చిత్తూరు పట్టణం గాంధీ సర్కిల్ నుండి పి .వి .కె .న్ డిగ్రీ కళాశాల వరకు రన్ ఫర్ యూనిటీ (ఐక్యత కొరకు పరుగు) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ లలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటూ, ఐక్యతా పరుగు నిర్వహించారు. పరుగులో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు బహుమతులు అందచేసినారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. ఆర్.శివానంద కిషోర్, చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డి.ఎస్.పి.లు చిన్నికృష్ణ, మహబూబ్ బాష, 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర, 2 టౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంటయ్య, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మనోహర్, ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు, ఆర్.ఐ లు శ్రీ సుధాకర్, చంద్రశేఖర్, చిత్తూరు పోలీస్ యూనియన్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా ఉంటా మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 31: బాధితుడికి అండగా ఉంటానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భరోసానిచ్చారు. శుక్రవారం గౌతమ్ నగర్ లో ప్రధాన రహదారి పక్కన ఓ పెద్ద బండ రాయి జారీ సమీపంలో ఉన్న ఆటో రిక్షా మీద పడి ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుడికి కొత్త ఆటో రిక్షా ఇప్పిస్తానని ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి కే శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

### దోషులు ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు

చిత్తూరు, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : మేయర్ కటారి అనురాధ, కటారి మోహన్ ల హత్య కేసులో తీర్పు వెల్లడించిన చిత్తూరు జిల్లా 9వ కోర్టు జడ్జి శ్రీనివాసరావు. ఐదుగురుని దోసులుగా నిర్ధారించి కోర్టు.

1 నుండి ఏ 5 వరకు నేరం చేసినట్లు నిర్ధారణ

శిక్ష ఖరారు...

చిత్తూరు నగరంలో నవంబర్ 17, 2015 వ సంవత్సరంలో అప్పటి దివంగత మేయర్ కటారి ఆనురాధ ఆమె భర్త కఠారి మోహన్ లను తుపాకులతో కాల్చి అత్యంత పాశవికంగా హత్య చేసిన సంఘటన విదితమే. హత్యకు పాల్పడిన చింటూ కటారి మోహన్ కు సొంత మేనల్లుడు. మిగిలిన 18 మందిని నిర్దోషిలుగా తేల్చిన న్యాయస్థానం. చింటూ అలియాస్ చంద్రశేఖర్ సి కె బాబు హత్యాయత్నం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు.

తీర్పు వివరాలు: ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెల్లడించిన తొమ్మిదవ కోర్టు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, ఎ1 శ్రీరామ చంద్రశేఖర్ ఏచింటూ ఎ2 వేంకటాచలపతి ఏ ముల్బాగల్ వెంకటేష్ ఎ3 జయప్రకాష్ రెడ్డి ఏ రెడ్డి,ఎ4 తోటి మంజునాథ్ ఎ 5 వెంకటేష్ ,చిత్తూరు జిల్లాలో ఐదుగురికి ఉరి శిక్ష వేస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం ప్రథమం,నేరం తెలిసి కూడా సాక్ష్యం చెప్పని కేసులో ఉన్న సాక్షులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జడ్జి ఆదేశం.



## మహానేత ఇందిరా గాంధీ గారి సేవలు చిరస్మరణీయాలు

### ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ): శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భారత ఉక్కు మహిళ, భారతదేశ మొట్టమొదటి మహిళ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఐక్యత, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అర్పించిన మహానేత ఇందిరా గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన మార్గదర్శనం ఇప్పటికీ దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తోందని అన్నారు. సమాజంలో సమానత్వం, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారు అని, దేశ ప్రజల హక్కుల కోసం చివరి వరకూ పోరాడిన నాయకురాలు ఇందిరా గాంధీ అన్నారు.

## ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ చిత్ర పటాలకు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు..

### వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): భారత దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి,భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లిస్వర్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహెూన్నత నాయకురాలు ఇందిరా గాంధీ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ.ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.నాడు కాంగ్రెస్ పార్టీ శ్రీమతి ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ చిత్ర పటాలకు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు..

### వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు..



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ): భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహెూన్నత నాయకురాలు ఇందిరా గాంధీ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన ఇందిరా గాంధీ.ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.నాడు కాంగ్రెస్ పార్టీ శ్రీమతి ఇందిరా గాంధీ గారి ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు. చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ మరియు వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుంబ కుప్పం ఆసుపత్రి అభివృద్ధికి మౌలిక వసతులు కొరకు నివేదికల సిద్ధం చేయండి

**తుంబ కుప్పం ఓహెచ్ఆర్ ట్యాంకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన బంగారుపాళ్యం మండలం, తుంబ కుప్పం పిహెచ్ సి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ : సుమిత్ కుమార్**





చిత్తూరు, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : తుంబ కుప్పం ఆసుపత్రి అభివృద్ధికి మౌలిక వసతులు కొరకు నివేదికల సిద్ధం చేయండి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తుంబ కుప్పం పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ నుఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళ్యం మండలం, తుంబ కుప్పం పిహెచ్ సి ఆకస్మికంగా తనిఖీ చేసి పీహెచ్ సి నందు ఉన్న ఓహెచ్ఆర్ ట్యాంకులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. గ్రామ ప్రజలకు తాగునీరు, వైద్య సేవల అందుబాటు, శుభ్రత పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సాధారణ ప్రసవాలు చేసేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సంబంధిత ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి అవగాహన పెంచాలన్నారు. మూడు నెలలకు అత్యవసర డ్రగ్స్,ల్యాబ్ రీజన్స్ మరియు సానిటరీ ఐటమ్స్ కొనుగోలు చేయవలసిందిగా ఆదేశించారు. డాక్టర్లు సకాలంలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. పి హెచ్ సి నందు అందించే మందులు వివరాలకు సంబంధించిన అన్ని రికార్డులను తనిఖీ చేసి స్టాఫ్ అటెండెన్స్, వ్యాక్సిన్ మెయింటెనెన్స్, డెలివరీ, లేబరేటరీ, మందుల నిల్వ తనకి చేసి పలు సూచనలు జారీ చేశారు. అలాగే డెలివరీకి కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్, మరియు ఇతర ఎక్విప్మెంట్లు కలెక్టర్ కి వివరించారుఈ పిహెచ్ సి ఇంటీరియర్ గా ఉన్నందున వివిధ గ్రామాలు మిళితమై ఉన్నందున ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించాలని తెలిపారు. పి హెచ్ సి లో రోజుకు 100 నుంచి 200 దాకా ఓపి కేసులు రావడం జరుగుతుందని అందులో జనరల్ కేసులు ఎక్కువగా రావడం జరుగుతుందని, డాక్టర్లతో కలిసి 30 మంది సిబ్బంది కలరని మెడికల్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ డిడి జయరాజు, డిపిఓ సుధాకర్ స్థానిక పి హెచ్ సి డాక్టర్ లోహిత్, డిటి కళ్యాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను పరామర్శించిన తుమ్మల యుగంధర్



ఖమ్మం ఆర్చి అక్టోబర్31 ( విజన్ ఆంధ్ర) : రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ, బూడిదంపాడు గ్రామాలలో. మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ దీపక్ నాయక్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి అధికంగా నష్టపోయిన పత్తి పంటలను మరియు రైతు కుటుంబాలను పరామర్శించిన ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ కార్యక్రమంలో భాగంగా నష్టపోయిన రైతు కుటుంబాలతో మాట్లాడుతూ ,నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా అధిక వర్షాలకు నష్టపోయే పంటలు కాకుండా.. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం చేకూరే విధంగా పామాయిల్ తోటలను పెంచాలని, రసాయన ఎరువులు కాకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేయాలని కోరుతూ.వాటికి కావలసిన డ్రిప్ పైపులు మరియు మొక్కలను ఉచితంగా పంపిణీ చేసేలా ప్రభుత్వం ద్వారా కార్యక్రమమును చేపడుతామని రైతులకు భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు మరియు స్థానిక రైతులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ కి చెందిన సుజాత కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని తెలిపారు.


ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు , బ్రిక్ శ్రీనివాస్, గోపాల్, లింగం, సత్యనారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.

## ఏ శాఖ ఇచ్చినా ఓకే : మంత్రి అజారుద్దీన్




హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): హైదరాబాద్: తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ ఇవాళ(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. ఈ మేరకు.. అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు.. మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటిని వేరువేరుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తాని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది..

## రూ.3 వేల కోట్ల ఆర్థిక నేరం చేసిన నిందితుడిని రూ.2 కోట్లు తీసుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్‌పై సస్పెండ్



హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన సీపీ సజ్జనార్. ఆర్థిక నేరస్తుడిని ముంబయిలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకొస్తుండగా, రూ. 2 కోట్ల డీల్ కుదుర్చుకొని వదిలేసిన టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్. నిందితుల నుంచి తీసుకున్న రూ. 2 కోట్లను పైఅధికారులకు ఇచ్చినట్టు ఆరోపణలు. శ్రీకాంత్‌తో పాటు అధికారుల పాత్రపై పూర్తి స్థాయిలో దర్యాప్తుకు ఆదేశించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్..

## వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఆర్ సి, అక్టోబర్ 30 (విజన్ ఆంధ్ర) : వర్షానికి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు.గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండలం, చిరుమర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కాగా మొంథా తుఫాను కారణంగా గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఐకెపి కేంద్రంలోని ధాన్యం తడిసి రంగు మారిపోగా ధాన్యం కొనుగోలు విషయంలో చిరుమర్తి కొనుగోలు కేంద్రానికి అనుసంధానం చేసిన రైస్ మిల్లుతో సమన్వయం చేసుకుని ధాన్యం దించుకునేలా చూడాలని డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి కి సూచించారు. ఎక్కువ రోజులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉంచవద్దని, వర్షాలను దృష్టిలో ఉంచుకొని దాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. టార్పాలిన్లు,లారీల సమస్య లేకుండా ముందే చూసుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అయితే ఈ కేంద్రంలో కేవలం నలుగురు రైతులకు చెందిన ధాన్యం మాత్రమే వర్షానికి తడిసిపోయి రంగుమారిపోయినట్లు డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల డిఎం గోపికృష్ణ, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు .

## అత్యాచారం నిందితుడు అరెస్టు రిమాండ్

**- తప్పు చేసినవారు వారు పోలీసుల నుండి తప్పించుకోలేరు**

**- యస్పి యం. రాజేష్ చంద్ర,**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): తప్పు చేసిన వారు పోలీసులను తప్పించుకోలేరని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిధి పేట గ్రామ శివారులో అత్యాచార ఘటన నిందితుడిని అరెస్ట్ చేసి పాత్రికేయుల సమావేశంలో నవమాచారం తెలిపారు. తేది 2025-10-26. న పాల్వంచ మండలములోని ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన ఒక మహిళ వ్యవసాయ పొలాల పనుల కొరకు వెళ్ళు సమయములో కొచ్చేరువు ప్రాంతానికి చేరుకోగానే (నిర్మానుష ప్రాంతం) వెనక నుండి ఒక వ్యక్తి కనబడకుండా వచ్చి బలంగా కొట్టి గాయపరిచి కిందపడగా మరలా భయపెట్టి పొదలలోకి లాక్కెళ్లి అరుపులు కేకలు వేయకుండా నోరు మూసి బలవంతముగా ఆమెపై అత్యాచారం చేసి పారపోయాడని అతనిని గుర్తుపట్టగలను అని మాచారెడ్డి పిఎస్‌లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంబించడం జరిగింది. ఈ కేసు విచారణలో బాగముగా కొంత సమాచారం మేరకు శ్రీ మణికంఠ రైస్ మిల్ లో పనిచేయు బీహార్ రాష్ట్రానికి చెందిన రాహుల్ కుమార్ గా గుర్తించగ అతను పరారీలో ఉన్నట్లు తేలింది. వెంటనే కామారెడ్డి జిల్లా ఎస్.పి యం రాజేశ్ చంద్ర, ఆదేశాలమేరకు కామారెడ్డి ఎస్పి బి. చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకోవడానికి 1)కామారెడ్డి రూరల్ సిఐ, 2) ఎల్లారెడ్డి సిఐ, 3) సిసిఎస్ సిఐ, 4)మాచారెడ్డి ఎస్ఐ, 5) దేవునిపల్లి ఎస్ఐ, 6)గాంధారి ఎస్సై, 7)బీబీపేట్ ఎస్సై ను మొత్తం 7 ప్రత్యేక బృందాలను నియమించి అతను బీహార్ వెళ్లిపోవచ్చు అని భావిస్తూ ముందస్తుగా బీహార్, పంజాబ్ మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు ముందుగా పంపి నిందితుడు ఎన్ని ఉపాయాలు పన్నిన పై ఎత్తుగా ఆలోచిస్తూ సాంకేతిక & ముందస్తు సమాచార సేకరణ ఆధారముగా నిన్న అనగా తేది :30.10.2025 - 10 -30 నా మహారాష్ట్ర రాష్ట్రం లోని గోండియా జిల్లా నందు పరారీలో ఉన్న నిందితుడిని చాకచక్యంగా పట్టుకొవడం జరిగింది. చట్టప్రకారం అన్ని చర్యలు తీసుకొని అరెస్ట్ చేసి శుక్రవారం తేదీ 2025 -10- 31 న కోర్ట్ ముందు హాజరుపర్చబడును.

నిందితుల వివరాలు: రాహుల్ కుమార్ తండ్రి: రామ్ బిలాస్ రామ్, ( 26) కులం:చమల్ , వృత్తి: రైస్ మిల్ కూలీ, నివాసం:రత్నహ, బిష్ణుపూర్,ధూస్మరి,ఖగరియ,బిహార్ రాష్ట్రం, ప్రస్తుత నివాసం: ఫరీద్ పేట్ గ్రామం, పల్వంచ మండలం,కామారెడ్డి జిల్లా

స్వాధీనపు వివరాలు: నేరస్తుని యొక్క మొబైల్ ఫోన్. ఈ కేసులోని నిందితుడుని గుర్తించి పట్టుకోవడములో సఫలీకృతులైన కామారెడ్డి రూరల్ సిఐ రామన్, సిసిఎస్ సిఐ శ్రీనివాస్, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, పిసిఆర్ సిఐ నరేశ్, మాచారెడ్డి ఎస్సై .అనిల్, దేవునిపల్లి ఎస్సై రంజిత్, గాంధారి ఎస్సై ఆంజనేయులు, ఎస్ బి యస్.ఐ జి రాజు, ఐటీ సెల్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, , సిసిఎస్ కానిస్టేబుల్ లు గణపతి , రవి శ్రీనివాస్, సిబ్బంది మాచారెడ్డి పిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.

## సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లను వేగవంతం చేసి అందుబాటులోకి తేవాలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



కడప,అక్టోబర్31: (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి డిసెంబర్ మొదటి వారం నాటికి అన్ని మండలాలలో అందుబాటు లోకి వచ్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా సచివాలయంలోని బోర్డు రూమ్ నందు సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల పురోగతి పై జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో కడప నగరంలో స్మార్ట్ కిచెన్ మరియు సికె దిన్నె స్మార్ట్ కిచెన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామని ఈ స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా స్మార్ట్ కిచెన్లు అన్ని మండలాల్లో ఏర్పాటుకు సంబంధించి 33 స్మార్ట్ కిచెన్ ల ఏర్పాటు లో 23 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 10 స్మార్ట్ కిచెన్ల నిర్మాణ ప్రక్రియను కూడా త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో స్థల కేటాయింపు, ఇసుక, కంకర సంబంధించి సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని సంబంధిత ఆర్డిఓలను ఆదేశించారు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందిస్తున్న పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు పాఠశాలలోనే డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం ద్వారా అందించే భోజనాన్ని తింటున్నదీ, లేనిది అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను సేకరించాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా కూరగాయల కొనుగోలు సంబంధిత అంశాల పై డిఆర్డిఏ అధికారులు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్,డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,సమగ్ర శిక్ష ఏపిసి నిత్యానంద రాజు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్ లో..ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 31: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నేరేడ్ మెట్ లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ నాయకులు నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, పి.చంద్రశేఖర్, చిర్రా రాజలింగం, పి.యాది, ప్రవీణ్, జాన్సన్, రాఘవన్, ప్రభ, చెన్నారెడ్డి, మోహన్, నర్సింగ్ రావు, చార్లీ, యాప్రాల్ మహేష్, కృష్ణ, రాజేష్, సప్తగిరి కాలనీ కృష్ణ, అజయ్, పాస్టర్ రాజు, మనోజ్, డిమ్మి మహిళా నాయకురాలు సుధానాయుడు, మల్లిక, కవిత, సుధా, లక్ష్మి, విజయలక్ష్మి, కోటేశ్వరి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి అండగా ఉంటా మైనంపల్లి హనుమంతరావు



మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 31: బాధితుడికి అండగా ఉంటానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భరోసానిచ్చారు. శుక్రవారం గౌతమ్ నగర్ లో ప్రధాన రహదారి పక్కన ఓ పెద్ద బండ రాయి జారీ సమీపంలో ఉన్న ఆటో రిక్షా మీద పడి ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుడికి కొత్త ఆటో రిక్షా ఇప్పిస్తానని ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ బి కే శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగించని చోట మద్యం షాపులను ఏర్పాటు చేయాలి - ఎరువ వేణుమాధవ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని ఎమ్మార్వో ని మరియు దోమకొండ గ్రామ ఎక్సైజ్ సిఐ ని కలిసి ఈ సంవత్సరం ఏర్పాటు చేయబడే మద్యం షాపులను ప్రస్తుతం ఉన్న చోటు నుండి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగించని చోటుకు తరలించాలని దోమకొండ గ్రామ పౌరుడు ఎరువ వేణుమాధవ్ విజ్ఞప్తి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయమై ఇరువురు ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించారు.

## స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ - మురళీధర్ గౌడ్, నీలం చినరాజులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు కామారెడ్డి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి జన్మభూమి రోడ్డులో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఐక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అనేక సంస్థానాలు భారతదేశంలో కలవకుండా ఉన్న సమయంలో నాటి హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేశాడని, తెలంగాణ రాష్ట్రం కూడా నిజాం కాబందహస్తాల్లో ఉంటే, నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారత దేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ,ఆ మహనీయుని 150 వ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా యాత్ర నిర్వహించడం ఆనందదాయం అని అన్నారు. నేటి పౌరులకు ప్రతి ఒక్కరికి ఆ మహనీయుని గొప్పతనం తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం ఆదుకోవాలంటున్న రైతాంగం

కరీంనగర్,అక్టోబర్31: సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి.

# భారతదేశంలో 562 సంస్థానాలను విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

## అడుగు తడబడకుండా పాదాలకు పెద్ద అండ

### పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ



ఖమ్మం అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ):మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఓంకార క్షేత్రంలో కార్తీక వనభోజనాలకు 100 బస్తాలు బియ్యం వితరణ చేసిన బిజెపి నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి



బద్వేలు, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలో కార్తీక మాసం సందర్భంగా అనంతగిరి నందు హిందూ వనభోజనాలను ఓంకార క్షేత్రంలో ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హిందూ వనభోజన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ మాసంలో ఓంకార క్షేత్రంలో వనభోజన కార్యక్రమాలను హిందూ బత్తులందరూ విరివిగా వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ వనభోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ని ప్రముఖ బిజెపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామ్ సతీష్ రెడ్డి అభినందిస్తూ ఆ కార్యక్రమం నిర్వహణ కోసం భక్తులకు వన భోజన సౌకర్యం కోసం 100 బస్తాల బియ్యం ప్యాకెట్లను బిజెపి సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి వితరణ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం సహకరించిన పెద్దిరెడ్డి రాం సతీష్ రెడ్డి ని శ్రీ ఓంకార ఆలయ అభివృద్ధి కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతగిరిలోని శ్రీ ఓంకార క్షేత్రంలో నవంబర్ రెండో తేదీ ఆదివారం వైభవంగా జరుగుతుందని ప్రజలందరూ పాల్గొని ఆ శివయ్య అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ వారు కోరారు

## నేరేడ్ మెట్, కుషాయిగూడ పోలీస్ ల 2కె రన్

### హజరైన...ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర , పాపులర్ సింగర్ సాహితి




మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 31 : ఉక్కు మనిషి, స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశపు మాజీ ఉప ప్రధానమంత్రి, భారతదేశపు తొలి హెూం శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పుర స్కరించుకుని శుక్రవారం 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. కుషాయిగూడ ఏసీపీ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 2%ఎ% రన్ కార్యక్రమంలో నేరేడ్మెట్, కుషాయి గూడ, పోలీస్‌లు 'రన్ ఫర్ యూనిటీ' నినాదంతో రాధిక చౌరస్తా నుండి రాచకొండ సిపి ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంట ర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర , పాపులర్ సింగర్ సాహితి తదిత రులు హజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్ల భాయ్ పటేల్ దేశంలో 560 సంస్థానాలకు పైగా భారత దేశంలో విలీనం చేసి, స్వతంత్ర అనంతరం బిస్మార్క్ ఆఫ్ ఇండియాగా పేరు పొంది స్వతంత్రానికి పూర్వం 1928 సంవత్స రంలో బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొని 'సర్దార్' అనే బిరుదుని సంపాదించిన గొప్ప వ్యక్తి అన్నారు.దేశ పౌరులు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్, కుషాయిగూడ పరిధిలోని సిటిజన్స్, యూత్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది సుమారు 300 మంది పాల్గొన్నారు.

## సమాచారశాఖ డిడి ప్రసాదరావు పదవీవిరమణ అభినందనలు తెలిపిన తోటి ఉద్యోగులు

హైదరాబాద్,అక్టోబర్31 : సమాచార పౌర సంబంధాల శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్న జి ప్రసాదరావు శుక్రవారం పదవీ విరమణ చేశారు వివిధ హోదాల్లో దాదాపు 41 సంవత్సరాల సర్వీసు అనంతరం నేడు ప్రసాదరావు పదవి విరమణ కార్యక్రమాన్ని సమాచార భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో వివిధ హోదాల్లో పని చేసిన ప్రసాదా రావు సేవలను ఈ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన సీనియర్ అధికారులు కొనియాడారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు డీ.ఎస్ జగన్, డి శ్రీనివాస్, కే వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్లు హాష్మి, వై వెంకటేశ్వర్లు, సురేష్, ఆర్.ఐ.ఈ జయరాం మూర్తి, తెలంగాణ మాసపత్రిక ఎడిటర్ శాస్త్రి లతోపాటు సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, డిడి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా 2 కే రన్ ప్రారంభించిన కలెక్టర్ ఎస్పీ

వనపర్తి అక్టోబర్ 31( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి). స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు, మాజీ ఉప ప్రధాని, భారత దేశ హెూం శాఖ మంత్రి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, అమర వీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవార ఉదయం వనపర్తి పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్డీఓ కార్యాలయ చౌరస్తా ద్వారా పాలిటెక్నిక్ మైదానం వరకు సాగిన సమైక్యత దినోత్సవం 2కిలోమీటర్ల పరుగు ను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అటవీ శాఖ అధికారి కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశంలో 562 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి అనేక సంస్థానాలలో రాజులు స్వయం పాలన కొనసాగిస్తున్నారని, అందులో హైదరాబాద్ సంస్థానం సైతం ఒకటని గుర్తు చేశారు.

భారత దేశం 4 ట్రిలియన్ డాలర్ల జి.డి.పి సాధించి అభివృద్ధి పథంలో కొనసాగుతుందని, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 2 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. యువత భిన్నత్వంలో ఏకత్వం సాధించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. యువత ఎక్కడ ఉన్నా ఏ దేశంలో ఉన్న దేశానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ యువత కుల మతాలకు అతీతంగా ఐక్యంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ పిలుపునిచ్చారు. భారత దేశానికి హెూం శాఖ మంత్రి గా పని చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసి ఐక్యత సాధించారని గుర్తు చేశారు. ప్రజలు ఎవరికి వారు ప్రత్యేకం కాదని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఐక్యతతో ఉండి విజయం సాధించాలని, ఐక్యత లేకుండా విజయాన్ని సాధించలేమని చెప్పారు. ఆస్ట్రేలియా తో భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన చిరస్మరణీయమైన విజయాన్ని ఉదహరించారు. ఐక్యత వల్ల మాత్రమే విజయం సాధ్యమవుతుందని తెలియజేశారు. ప్రజలు సామాజిక బాధ్యతలు గుర్తెరగాలని, పారిశుధ్యం , పచ్చదనం విషయంలో తమ వంతు బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం 2కె రన్ విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్పీ ఎ .ఆర్.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.ఎఫ్. ఒ కె. అరవింద్ ప్రసాద్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, యువత రన్ లో పాల్గొన్నారు.

# డయల్ 100కు వందనం....

## సత్ఫలితాలు ఇస్తున్న డయల్ 100 సేవలపై ఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణ జిల్లాలో ఇప్పటివరకు 13501 కాల్స్ మూడు నుండి ఐదు నిమిషాల్లో సంఘటన స్థలాలకు చేరిక




వనపర్తి అక్టోబర్ 31( విజన్ ఆంధ్ర ప్రతినిధి) వనపర్తి జిల్లాలో డయల్ 100 సేవలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు వ్యవస్థ 24 గంటల పాటు పనిచేస్తోంది. ఆపద సమయాల్లో డయల్ 100 కు కాల్ చేస్తే నిమిషాలలో స్పందిస్తున్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాల పై సైతం ఫిర్యాదు వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వారి ఆట కట్టిస్తున్నారు. వేధింపులకు గురవుతున్న మహిళలకు భరోసనిస్తున్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ ప్రాంతాలు మద్యం సేవించడం, రోడ్డు ప్రమాదాలు జూదం మట్కా తదితర సంఘటనలపై సమాచారం వచ్చిన మూడు నుంచి ఐదు నిమిషాల్లో అక్కడికి చేరుకుంటున్నారు. అవసరమైతే అక్కడే కౌన్సిలింగ్ ఇప్పిచ్చి సమస్య పరిష్కరించేలా చొరవ చూపుతున్నారు. పలు కేసుల్లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేస్తున్నారు. అలాగే బాధితులకు న్యాయం జరిగిందా లేదా అనేది ఆ శాఖ ఉన్న తాధికారులు ఆరా తీస్తున్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో సిబ్బంది పనితీరులో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ఏడాది ఇప్పటివరకు 13501 కాల్స్ వచ్చాయి. అయితే కొంతమంది పోకిరీలు ఫేక్ కాల్స్ చేస్తున్నారు దీనివల్ల అత్యవసర సమయాల్లో బాధితులు నష్టపోయే ప్రమాదం ఉంది.

విశేష స్పందన.......

డయల్ 100 కు ప్రజలు సమాచారం ఇచ్చిన వెంటనే ఆపత్కాలంలో కొందరి ప్రాణాలు నిలుస్తుండగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారికి చెక్ పెడుతున్నారు. గత ఏడాది డయల్ 100 కు 16 888 కాల్స్ రాగా ఈ ఏడాది నేటి వరకు 13501 కాల్స్ వచ్చాయి. ఇందులో మహిళలకు వేధింపుల లో గత ఏడాది4119 కాల్స్ రాగా ఈ ఏడాది 31018 వచ్చాయి. ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 604 కాల్స్ వచ్చినట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. బహిరంగ న్యూసెన్స్ చేస్తూ ఉంటే వచ్చిన కాల్స్2037 వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు ఈ కేసులకు సంబంధించి 21 మంది పై ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశారు. అయితే డయల్ 100 వాహనం 24 గంటల పాటు ఆయా గ్రామాలు కాలనీలలో తిరుగుతూ పర్యవేక్షిస్తూ ఉంటారు. అందుబాటు లో లేని సమయంలో బ్లూ కోట్ వాహనం అందుబాటులో ఉంటుంది. డయల్ 100 కు సమాచారం ఇచ్చిన బాధితులు వ్యక్తుల వద్ద నుంచి పోలీసు శాఖ ఫీడ్ బ్యాక్ తీసుకుంటుంది. వ్యక్తులకు న్యాయం జరిగిందా లేదా సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చారా లేదా పోలీసులు స్టేషన్ కి పిలిపించి వివరాలు తీసుకుంటున్నారా లేదా వంటి సమాచారం పై ఆరా తీస్తున్నారు .పోలీసుల నుండి. తక్షణమే స్పందన ఉండటంతో బాధితులు డయల్ 100 కు సమాచారం ఇచ్చి తమని తాము కాపాడుకుంటున్నారు.

## బీజేపీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కావాలి



శేరిలింగంపల్లి. అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు షేక్‌పేట్ డివిజన్‌లోని ఓయూ కాలనీ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ డివిజన్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ నాయకులు, స్థానిక నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల బ్రతుకులకు భరోసా నిచ్చిన పార్టీ బీజేపీ అయితే, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ, 1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ, జనహృదయాలను గెలుచుకుంటూ సాగిన పాదయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, సేవాభావంతో ఉన్న అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలు నిజమైన అభివృద్ధి కోరుకుంటే కమలం గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, సీనియర్ నాయకులు వసంతకుమార్ యాదవ్, అనిల్ గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, నరసింహరాజు, వరలక్ష్మి, ధీరజ్, అన్సారీ, దినేష్ యాదవ్, రాఘవేంద్ర, మోహన్ రెడ్డి, దుర్గారామ్, బబ్లూ సింగ్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ , స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ - ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిట్ – టు కె 2K' ఘనంగా నిర్వహించారు. పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఏక్తా దివస్" సందర్భంగా విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.జాతీయ ఐక్యతకు నిదర్శనంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఐక్యత పరుగు విజయవంతం టు కె రన్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "జాతీయ ఐక్యత దినోత్సవం"ను పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కామారెడ్డి డీఎస్పీ కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు యువత చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.కామారెడ్డి డీఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు జీవధాన్ స్కూల్ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పటేల్ విగ్రహానికి పుష్పమాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా ఐక్యత పరుగు కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడు. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలి.కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయతా భావం పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.అంతేకాక, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి అదనపుఎస్పీ కే నరసింహ రెడ్డి, , ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది మరియు వివిధ కాలేజీల విద్యార్థులు, యువకులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై పాదయాత్ర చేసిన మియాపూర్ కార్పోరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి.అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర): మియాపూర్ డివిజన్ పరిధిలోనీ స్టాలిన్ నగర్ కాలనీలో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలసి కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీ వాసులు కాలనీలో గల పలు సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగినది అని, స్టాలిన్ నగర్ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పర్యటించి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది,కొన్ని సమస్యలు అక్కడ్కడే పరిష్కరించడం జరిగినది,లి పిఎసి ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతోలి స్టాలిన్ నగర్ కాలనీలో గల సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని,మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు, ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ నాయక్,స్టాలిన్ నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటేష్,స్థానిక నాయకులు హనుమంత్ రావు, మోహిన్, నరేష్, శ్యామల, రఘు, శ్రీను , నర్సప్ప,దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ అధ్వర్యంలో 2కె రన్ పర్ యూనిటీ కార్యక్రమం ఎస్ఐ టీవీఆర్ సూరి



మంగపేట అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్: మండలంలో ఉప ప్రధాని కేంద్ర హెూమ్ మంత్రి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మంగపేట పోలీస్ శాఖ అధ్వర్యంలో 2కె రన్ పర్ యూనిటీ కార్యక్రమం స్థానిక ఎస్ఐ టీవీఅర్ సూరి అధ్వర్యంలో సుమారు 200 మందితో అంగ రంగా వైభావంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేంచి ఎస్ఐ సూరి మాట్లాడుతూ భారత స్వతంత్ర దేశంగా ఏర్పడిన తరువాత కూడా సుమారు 565 రాజ్యాలు హైదరాబాద్ సంస్థనంతో కలిపి భారత్ లో విలీనం కాలేదు దేశానికి మొదటి ఉప ప్రధాని హెూం శాఖ మంత్రిగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఆటక్ నుండి కటక్ వరకు వున్న చిన్న చిన్న రాజ్యలను భారతదేశం దేశంలో కలపడానికి విశేషమైన కృషి చేసారు సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ధీర్యం దైర్యం రాజకీయ చాణక్యం ఓర్పు పట్టుదల స్థిరమైన సంకల్పం వల్లనే భారత యూనియన్ లో చిన్న చిన్న రాజ్యలన్నీ కలపగాలిగారు భారత్ ను ఒక సర్వబౌమ దేశంగా ఏకికరించే మహోత్తర కార్యానికి పునుకోని సఫలికృతమయ్యారు భారత దేశాన్ని ఒకటిగా చేసారు అందుకే ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని యావత్తు దేశం మొత్తం సంబరాలు జరుపుకొంటుంది అలాంటి మహనీయుని జయంతి ని మన మండలంలో జరుపుకోవడం మన అదృష్టంగా భావిస్తున్నాను ఇలాంటి మహనీయులు దేశం కొరకు చేసిన సేవలను అందరూ అంది పుచ్చుకొని భారతదేశం అభివృద్ధి కొరకు యువత పాటు పడాలని అందరిని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పోలీస్ లు యువజన సంఘాలు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్‌తో రూ.5,244 కోట్ల మేర నష్టం

### కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నివేదిక అందచేత

అమరావతి,అక్టోబర్31 : ఏపీలో 'మొంథా' తుపాను బీభత్సంతో వాటిల్లిన నష్టంపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నివేదిక అందించింది. మొత్తం రూ. 5,244 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని కోరారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ కు దెబ్బతిన్న పంటలు ,రోడ్లు, కల్వర్టులు ..

**వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన..**

**భారీ వరదల్లో గల్లంతు అయిన జంట గాలింపుకు రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం..**

**హుస్నాబాద్ మీదుగా ముఖ్యమంత్రి ఏరియాలో సర్వే**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 31: వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది జాతీయ విపత్తు గా ప్రకటించి రాష్ట్రానికి కేంద్రం సహకరించాలి – మంత్రి పొన్నం ప్రభాకర్ మొంథా తుఫాన్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రళయం సృష్టించింది.. వేలాది ఎకరాల్లో పంట నష్టం చేసింది. భారీ వరదకు మార్కెట్లలోధాన్యంకొట్టుకుపోయింది. కిలోమీటర్ల మేర రోడ్డు ధ్వంసం అయింది. కల్వర్టులు పూర్తిగా కూలిపోయాయి. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రైతు కంట కన్నీరు కనిపిస్తుంది. ప్రతి చెరువు భీకరంగా అలుగులు పొంగుతున్నాయి. ఇక గ్రామానికి మరో గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మంత్రి పొన్నం ప్రభాకర్సుటాహుటిన నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అక్కన్నపేట మండలం మోత్కులపల్లె వాగు దాటుతుండగా బైక్ పై వెళ్తున్న ఇద్దరు భార్యాభర్తలు ప్రణయ్, కల్పనలు గల్లంతైన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్పరి శీలించారు. గల్లంతు అయి 24 గంటలు దాటిన ఇంత వరకు దొరకకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేసేలా చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ తో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ నిరంతరం అక్కడే ఉండిసెర్చ్ఆపరేషన్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఫైర్ ఫైటర్స్ ,గజ ఈతగాళ్ల తో గాలించిన ప్రయోజనం లేకపోవడంతో ఈరాత్రి ఎస్డిఆరెఫ్ బృందాలు ఘటనస్థలానికిచేరుకున్నాయనీ పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో రేపు ఉదయం నుండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసి గల్లంతు అయిన ఆచూకీ వేదికెల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు .గల్లంతు అయిన ప్రణయ్, కల్పనల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతుండటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని ఓదార్చారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులకు బాధితులకు తానున్నంటూ దైర్యం కల్పించారు. బస్వాపూర్ పోరెడ్డిపల్లి లో వరద ఉధృతికి తెగిన రోడ్డు పరిశీలించారు. గత ఆరు దశాబ్దాలుగా ఇంతలా బీభత్సమైన వరద చూడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. తెగిన రోడ్లను ,కూలిన బ్రిడ్జిలు , కల్వర్టులను పునః నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం భారీ వరదకు కొట్టుకుపోవడంతో ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మహిళా రైతు వీరవ్వ కు చెందిన ధాన్యం పూర్తిగా వరదల్లో తుడుచుకుపెట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతము అయ్యారు. మహిళా రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు. ఇంకా మార్కెట్ లో ఉన్న తడిసిన ధాన్యాన్ని రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో సీతారాంపూర్ చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందుర్తి లో లెవెల్బ్రిడ్జిమునిగిపోవడంతో త్వరలోనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. సైదాపూర్ మండల కేంద్రంలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది దానిని కొనుగోలుచేయాలని ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి కల్వర్టు వద్ద అప్పని నాగేంద్రం వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు. వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గట్ల నర్సింగాపూర్ వద్ద తెగిన కల్వర్టు ను పరిశీలించారు. రాష్ట్రంలోగతంలోఎప్పుడూ లేని విపత్తు తుఫాన్ ప్రభావం వల్ల వచ్చిందని హుస్నాబాద్ లో జరిగిన నష్టం ఊహించని విధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి హుస్నాబాద్ విపత్తు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేపు హుస్నాబాద్, హనుమకొండ , వరంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయనున్నారు. మరోవైపు దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ విపత్తు ను ఎదుర్కొని రైతులకు ప్రజలకు అండగా ఉందామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ ఆర్ సి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .రైతులు వారి ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని చెప్పారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, అనుముల (హలియా) మండలం, రామడుగు లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17% తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు, మూడు రోజుల తర్వాత తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం సరైన తేమశాతం, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## చట్ట బద్దత లేని లంబాడ లను ST జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ తో నవంబర్ 23న చలో ఉట్నూర్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) ఆదివాసీ బచావో లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో ST జాబితా నుండి లంబాడలను తొలిగించలానే ఏకైక డిమాండ్తో నవంబర్ 23న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రంగా ఎంపీడీఓ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం పేరిట భారీ బహిరంగ సభకు ఆదివాసీ అన్ని సంఘాల సమన్వయ కర్త మెస్రం దుర్గు(జిల్లా మేడి)పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ఆదివాసులు పెద్ద మొత్తం లో ఆదివాసీ ప్రజలు తరలి రావాలి అని తెలియచేస్తున్నాము అని, ఆదిలాబాద్ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ గా పేరు పొందింది అలాంటిది ఉట్నూర్ సభకు భారీ నుంచి అతి భారీగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయగలరు. ఈ సభకు అన్ని కుల సంఘాలు ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు కలిసి పని చేయాలనీ ఈ సందర్భంగా తెలియచేస్తున్నాము అని ఈ కార్యక్రమంలో పెందోర్ దాదిరావు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సెడ్మాకి రామారావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు రాయి సిడం జంగు ఆదివాసీ సేన జిల్లా అధ్యక్షులు ఉయిక సుదర్శన్ తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు & ప్రదన్ సంఘం జిల్లా అధ్యక్షులు ముకడే విష్ణు అంద్ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సిడం జంగు దేవ్ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనక గణేష్ ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మాడవి ఆనంద్ రావ్ జిల్లా రాయి సెంటర్ కోశాధికారి కారి మెస్రం మనిక్ రావు తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు నైతం చిత్రు పటేల్ మత్తడి సర్మేడి పూర్క చిత్రు తుడుందెబ్బ ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు ఆడ శ్రీ రం తుడుందెబ్బ నార్నూర్ మండల అధ్యక్షులు పూసం ఈశ్రు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నార్నూర్ అధ్యక్షులు పెందోర్ త్రి మూర్తి తుడుందెబ్బ ఉట్నూర్ మండల అధ్యక్షులు పెందోర్ మహేందర్ ఆదివాసీ విద్యార్థి సంఘం సిర్కొండ మండల అధ్యక్షులు మెస్రం మోతిరం తుడుందెబ్బ నార్నూర్ మండల ఉపాధ్యక్షులుపూసం దేవరావు జాండా రాయి సెంటర్ గితేదారి తదితరులు పాల్గొన్నారు

# పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి.అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర): రూ.2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(%ఖ+ఱ%) పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 5 లక్షల 80 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(యు జి డి) పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు జలమండలి అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మరియు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో ఈ రోజు ఆదిత్య నగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నాదృష్టికిగాని ,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని ఆదిత్యనగర్, కమలమ్మ బస్తి, జన్మభూమి కాలనీ, శంశిగుడా, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీలలో గల ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, నిత్యం పొంగుతుండటం వలన కాలనీ వాసులు ,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని దృష్టిలో పెట్టుకొని ఈ రోజు యు జి డి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని, అదేవిధంగా ప్రతి కాలనీలో స్వచ్ఛమైన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం చేపట్టడం ద్వారా కాలనీ వాసులకు ప్రజలకు, స్వచ్చెమన మంచి నీరు అందించడమే లక్ష్యంగా పన చేస్తామని మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యు జి డి పైప్ లైన్వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ,ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది,నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగా సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజక ర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం హరిశంకర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ఝాన్సీ మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

**మంత్రి సత్యకుమార్తో చర్చలు సఫలం**

**తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం**

అమరావతి,అక్టోబర్31 : ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది.

# అజారుద్దీన్ అనే నేను..మంత్రిగా ప్రమాణం, శాఖల పై రేవంత్ నిర్ణయం..!!



హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. అనూహ్య పరిణామాల వేళ రేవంత్ కేబినెట్ లో అజారుద్దీన్ మంత్రి అయ్యారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా అజారుద్దీన్ కు మంత్రి పదవి దక్కింది. రాజ్ భవన్ లో గవర్నర్ మంత్రిగా అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక.. అజారుద్దీన్ కు కేటాయించే శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరి మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. అజారుద్దీన్ ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి ఓడిపోయిన అజారుద్దీన్ కు..ఇప్పుడు అక్కడ ఉప ఎన్నిక వేళ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో సీటు ఆశించిన అజారుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేసారు. కోదండ రెడ్డి తో పాటుగా అజారుద్దీన్ పేరును గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలకు ఆమోదం లభించ లేదు. ఏదైనా సాంకేతిక కారణాలో నిర్ణయం ఆగినా.. ఇతర కోటాలో ఆరు నెలల్లోగా అజారుద్దీన్ ను ఎమ్మెల్సీని చేయాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మంత్రిగా అవకాశం కల్పించారు. ఇక.. అజారుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు అయిన తరువాత అనేక రకాల చర్చలు తెర మీదకు వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో ఒక వర్గం ఓట్ల కోసమే అజారుద్దీన్ ను మంత్రి చేస్తున్నారంటూ బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నిక తరువాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీని పైన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అభిప్రాయం కోరారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో ముందుగా నిర్ణయించిన విధంగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరిగింది. సీఎం రేవంత్.. మంత్రులు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇక.. అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా మరో కీలక శాఖ అప్పగిస్తారని చెబుతున్నారు. ఈ మధ్యాహ్నం అజారుద్దీన్ శాఖ పైన అధికారికంగా ఉత్తర్వుల ను జారీ చేయనున్నారు. ఇప్పుడు కేబినెట్ లో మరో రెండు బెర్తులు ఖాళీ ఉన్నాయి. డిసెంబర్ లో పూర్తి స్థాయిలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరి మంత్రి పదవులకు ఉద్వాసన.. మరి కొందరికి అవకాశం.. శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది.

## కిషన్ రెడ్డికి మహేష్ కుమార్ గౌడ్ సవాల్..




హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. కాంగ్రెస్ నేత అజారుద్దీన్పై ఎలాంటి కేసులు ఉన్నాయి..? అవి ఏమయ్యాయో కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి..? అని ప్రశ్నించారు. భారత కెప్టెన్గా అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించిన విషయం కిషన్ రెడ్డి మరిచిపోయారా..? అని మండిపడ్డారు. ఎంపీగా కూడా అజారుద్దీన్ ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. అజారుద్దీన్ మంత్రి పదవిపై బీజేపీ నేతలు ఎందుకు అక్కసు వెళ్లగక్కుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శిం చారు. అజారుద్దీన్ సుదీర్ఘ కాలం దేశానికి సేవలు అందించిన వ్యక్తి అని కొనియాడారు. అజారుద్దీన్కు మంత్రి పదవి ఇవ్వడం వల్ల మైనారిటీలకు మేలు జరుగుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. మంత్రి పదవి గురించి మూడు నెలల ముందుగానే నిర్ణయం తీసుకున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తిర వ్యాఖ్యలు చేశారు..

## టీటీడీ పరకామణి చోరీ కేసు పై హైకోర్టులో విచారణ

అమరావతి,అక్టోబర్31 : టీటీడీ పరకామణి చోరీ కేసు పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ క్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యాయస్థానం నోటీసులు జారీ చేసిన వారిలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి, లీగల్ సర్వీసెస్ అథారిటి మెంబర్ సెక్రటరీ, తిరుపతి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీఐడీడీజీ, టీటీడీ ఈవో, సీవీఎస్ఓ, తిరుపతి వన్ టౌన్ పోలీస్స్టేషన్ ఎస్హెచ్ఓ, పరకామణి అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ అధికారి సతీష్ కుమార్, నిందితుడు పీవీ రవికుమార్ ఉన్నారు. అయితే తదుపరి విచారణని నవంబరు 17వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ఇచ్చిన ఉత్తర్వుల చట్టబద్ధతను తేల్చే వ్యవహారాన్ని న్యాయమూర్తులు జస్టిస్ రఘునందనరావు, జస్టిస్ సుభేందులకు చీఫ్ జస్టిస్ అప్పగించారు.

## నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన భారతదేశ తొలి ఉపప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**- 150 వ జయంతి సందర్భంగా సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు పోలీసులు నిర్వహించిన 2కె రన్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర): నిజాం మెడలు వంచి, రజాకార్లను తరిమికొట్టి, స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన ధీరోద్ధాత్తుడు. భారతదేశ తొలి ఉపప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు పోలీసు వారు నిర్వహించిన 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిస్మరన్ రెడ్డి పాల్గొని సర్దార్ పటేల్ యొక్క అనవూన ధైర్యసాహసాలు, ఆయన భారత దేశాన్ని పునర్ ఐక్యం చేసిన విధానం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ , ఉప న్యాసకులు సురేష్,రాజు, ప్రభాకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వృద్ధులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి -జిల్లా వైద్య అధికారి డా:కే మల్లికార్జునరావు



జనగామ ప్రతినిధి,(విజన్ ఆంధ్ర) వృద్ధులు నిర్దిష్ట వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. మల్లికార్జునరావు సూచించారు. శుక్రవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వయో మిత్ర హోమియో ఆరోగ్య శిబిరానికి అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కాగా వృద్ధులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వృద్ధులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ వృద్ధులు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలన్నారు. వైద్యులు సూచించిన మందులు మాత్రమే సమయానికి వేసుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్,డాక్టర్ మమత,డాక్టర్ నోమియా, డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ స్రవంతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్,డిపిఓ కుమార్,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 196 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



అనంతపురం క్రైమ్,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పెద్ద ఎత్తున తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విజిలెన్స్ అధికారుల తనిఖీలలో తెలుగు చూసింది. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లా అమలాపురం మండలంలోని చిట్నాడు గ్రామ శివారులో ఉన్న బస్టాప్ సమీపంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా కేఏ 06-ఏబి-1629 నంబరు ఐచర్ వాహనము ను పరిశీలించగా అందులో 346 బ్యాగులు (ఒక్కో బ్యాగు 50 కేజీలు) రేషన్ బియ్యం ఉన్నట్లు అధికారులు గుర్తించి వాహనాన్ని సీజ్ చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు స్వాధీన పరిచినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. నిందితులైన 1)ఆకుల మార్కెట్ ప్రసాద్ (డ్రైవర్), 2) బియ్యం యజమాని అయినటువంటి సేతురం పావగడ, 3) వాహనం యజమాని వెంకటేష్ పావగడ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ సద్గురుడు, ఏఈఈ రవీంద్రనాథ్, అమరాపురం సిఎస్డిటి నవీన్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



చిత్తూరు, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరులోని సీతమ్స్ కాలేజీలో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఇంజినీరింగ్ థర్డ్ ఇయర్ చదువుతున్న యువతి కాలేజీ బిల్డింగ్ పైనుంచి దూకేసింది. తీవ్రంగా గాయపడిన ఆమెను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వేలూరు సీఎంసీకి రెఫర్ చేశారు. చిత్తూరు తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈమె ఆత్మహత్యకు ప్రయత్నించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఆర్ సి , అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థినిలకు సూచించారు. ఇందుకుగాను రెగ్యులర్ గా పాఠశాలకు హాజరుకావాలని అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా , తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, ఉన్నారు.

# నవంబర్ 1.... మధుర జ్ఞాపకాలు

## నా వృత్తిలో నవంబర్ 1వ తేదీ ఒక మధుర జ్ఞాపకం సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ

ఖమ్మం అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ): తన పాత్రికేయ వృత్తిలో నవంబర్ 1వ తేదీ ఒక మధుర జ్ఞాపకమని, ఈ రోజును తాను ఎప్పటికీ మరువలేనని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ తెలిపారు. ఎంతో రాజకీయ చైతన్యం గల ఖమ్మం జిల్లా కేంద్రంలో 41 సంవత్సరాల క్రితం 1984 నవంబర్ 1వ తేదీన తాను ఇండియన్ ఎక్స్ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలకు కరస్పాండెంట్గా నియమింపబడ్డానని ఆయన తెలిపారు. అంతకుముందు ఇల్లందులో ఈ రెండు దినపత్రికలకు కరస్పాండెంట్గా పనిచేసానని, తన ప్రతిభ, విద్యార్హతలను గుర్తించి తనను జిల్లా కేంద్రంలో కరస్పాండెంట్గా నియమించారని ఆయన తెలిపారు. నాలుగు దశాబ్దాల క్రితమే 25 సంవత్సరాల వయస్సులో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ రెండు ప్రముఖ దినపత్రికలకు జర్నలిస్టుగా పనిచేసే అవకాశం తనకు లభించిందని హర్షం వ్యక్తం చేసారు. వృత్తిలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ఎంతో అంకితభావంతో విధులను నిర్వర్తించి ప్రజల ఆదరణ పొందడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, సమాజ సేవలో జర్నలిస్టుగా తాను నిజమైన సంతృప్తి పొందానని ఆయన స్పష్టం చేసారు. ఖమ్మంలో అప్పటి పాత్రికేయ రంగానికి సంబంధించిన విషయాలను సూర్యనారాయణ వివరించారు. 1984, 1985 సంవత్సరాలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో 'ఈనాడు'కు నాగేశ్వరరావు, 'ఇండియన్ ఎక్స్ప్రెస్', 'ఆంధ్రప్రభ' దినపత్రికలను యస్.వి. సూర్యనారాయణ, 'ఆంధ్రజ్యోతి'కి కౌముది, 'ఆంధ్రప్రతిక'కు ఆర్. భవానీ సింగ్, 'ఆంధ్రభూమి', 'డెక్కన్ క్రానికల్'కు జె.సూర్యనారాయణ, 'ఉదయం'కు వక్కలంక వెంకటేశ్వర్లు, 'విశాలాంధ్ర'కు రాఘవయ్య 'ప్రజాశక్తి'కి యాదా జానయ్య, 'సియాసత్' (ఉర్దూ పత్రిక)కు మొహ్మద్ ఇస్మాయిల్ పత్రికా ప్రతినిధులు (కరస్పాండెంట్స్)గా పనిచేసారు. 'ఉదయం' దినపత్రికకు గంటి అన్నాజీరావు



రోవింగ్ కరస్పాండెంట్గా పనిచేసారు. 'ఖమ్మం టుడే' (వీక్లీ)కు ఎస్వి కిషన్, 'జనత'కు ఎన్. శివానంద, 'గమనం'కు బాలిరెడ్డి, 'పోతుగడ్డ'కు నరసింహారావు జర్నలిస్టులుగా పనిచేసారు. అప్పట్లో జిల్లా కేంద్రంలో కేవలం పది, పదిహేను మంది జర్నలిస్టులు మాత్రమే వుండేవారు. ఆ రోజులలో ఖమ్మం పట్టణానికి ఎనిమిది తెలుగు దినపత్రికలు, మూడు ఆంగ్ల దినపత్రికలు, ఒక ఉర్దూ పత్రిక వచ్చేవి. జిల్లా కేంద్రంలో వివిధ ఏరియాలకు, వివిధ విభాగాలకు రిపోర్టర్లు వుండేవారు కాదు. ఒకే పత్రికా సంస్థకు చెందిన రెండు దిన పత్రికలను కూడా ఒక్కరే కరస్పాండెంట్గా వుండేవారు. ఎంతో రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేతలకు పుట్టినిల్లుగాను, కమ్యూనిస్టులకు కంచుకోటగాను పేరు పొందింది. ఖమ్మంను పోరాటాల గుమ్మంగా వర్ణించవచ్చు. ఇక్కడ జర్నలిస్టులు ఐకమత్యంగా వుంటూ ఎంతో కష్టపడి పనిచేసారు. జర్నలిస్టులను ప్రజలు, ప్రభుత్వ అధికారులు ఎంతో గౌరవించేవారు. జర్నలిస్టులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు వుండేది. వార్తా పత్రికలను విశేషంగా ఆదరించే పాఠకులు, ప్రజల సమస్యలను సహృదయతతో అర్థం చేసుకొని వాటిని వార్తల రూపంలో ప్రచురించి ప్రభుత్వానికి తెలియజేసే జర్నలిస్టులతో పత్రికా రంగం ప్రకాశించింది. పత్రికా రంగంలో పోటీలేని అనాడు ప్రజలు దినపత్రికలన్నింటినీ సమానంగా చూసేవారు. జర్నలిస్టులందరినీ సమానంగా గౌరవించేవారు. ఖమ్మం జిల్లా పత్రికా రంగం చరిత్రలో 1985వ సంవత్సరం ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుంది.

పాత్రికేయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఒక విశిష్ఠ స్థానం వుంది. జిల్లా కేంద్రంలో తర్వాత కాలంలో పత్రికా రంగం ఎంతో అభివృద్ధిని సాధించింది. స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీ అమలులోకి వచ్చిన తర్వాత కంప్యూటర్లు, స్కానర్లు రావడంతో జర్నలిస్టులకు ఎంతో మేలు జరిగింది. ఎటువంటి వ్యయప్రయసలు లేకుండా ఖమ్మం నుండి పత్రికా కార్యాలయాలకు వార్తలను ఫొటోలను పంపడానికి అవకాశం ఏర్పడింది. ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా పని చేయడం అదృష్టంగా, ఒక గొప్ప అరుదైన అవకాశంగా అప్పట్లో జర్నలిస్టులు భావించేవారు. ఇక్కడ వివిధ పత్రికలలో పని చేసిన పత్రికా ప్రతినిధులు సామాజిక, రాజకీయ పరిస్థితులపై ఎంతో అవగాహనతో, చక్కటి భాషా పరిజ్ఞానంతో ఎన్నో ఆసక్తికరమైన కథనాలను, వార్తలను వ్రాసి పాఠకుల ఆదరణను పొందారు. వృత్తిలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ ఎంతో మంది విద్యావంతులు, ప్రతిభావంతులు, మేధాసంపన్నులైన జర్నలిస్టులు ఎంతో కష్టపడి పనిచేసి, అంకిత భావంతోను, నిజాయితోను నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించారు. ఆదర్శవంతమైన ఆశయాలతో తమ విశేష ప్రతిభాపాటవాలతో ఖమ్మం జిల్లాలో పాత్రికేయ రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుంది. జిల్లాలో పాత్రికేయ రంగం విశేషంగా అభివృద్ధిని సాధించాలనే ఆశయంతో పని చేసిన జర్నలిస్టులు తమ లక్ష్య సాధనలో సఫలీకృతులయ్యారు. అప్పటి పరిస్థితులను తెలుసుకుంటే నేటి జర్నలిస్టులకు ఎంతో ఆశ్చర్యం కలుగుతుంది. ఎంతో అభివృద్ధిచెందిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రకాశిస్తున్న నేటి పత్రికా రంగాన్ని చూస్తే అప్పటి జర్నలిస్టులకు ఎంతో సంతోషం కలుగుతుంది. గత నాలుగున్నర దశాబ్దాలుగా జిల్లా కేంద్రంలో పాత్రికేయ రంగం విశేష అభివృద్ధిని సాధించింది. కాలానుగుణంగా ఇక్కడ దినపత్రికలు పెరగడంతో పాటు జర్నలిస్టుల సంఖ్య, పాఠకుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చెందిన ఎంతో మంది రిపోర్టర్లు అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఖమ్మం జిల్లా కేంద్రంలో జర్నలిస్టుగా పనిచేయడం ఒక కీర్తి కిరీటంగా భావించవచ్చు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న మీడియా రంగం రానున్న కాలంలో ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి ఉంటుందని, జర్నలిస్టులకు ఎంతో మేలు జరుగుతుందని ఆకాంక్షిద్దాం.

## జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ యూనిటి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్ పి అశోక్ కుమార్




జగిత్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర) :జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ (ఐక్యత పరుగు) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్ స్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ పి మాట్లాడుతూ సర్దార్ పటేల్ గారు దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి అన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి అన్నారు. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో ,యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రవి, కరుణాకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు: కిషన్ రెడ్డి

హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపైఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.




ఉక్కు నేత పటేల్: లక్ష్మణ్

ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు.

అది పటేల్ త్యాగఫలితమే: ఏలేటి

పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

## ప్రైవేట్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాలు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి సుధ



బద్వేలు, అక్టోబర్ 31( విజన్ ఆంధ్ర) ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా వైయస్సార్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గోపవరం మండలంలోని కాలువపల్లి గ్రామంలో వై.యస్.ఆర్.సి పార్టీ అధ్యక్షుడు శ్రీ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా,, సుధా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మంచి ఉద్దేశం తో పేదలకు నాణ్యమైన వైద్యం,కార్పొరేట్ తరహా లో అందించాలని ఉద్దేశం మరియు మన పిల్లలు వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్య విద్య అభ్యసించే విధంగా మెడికల్ సీట్లు పెంచి మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది అని తెలిపారు రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు లకు శ్రీకారం చుట్టి చరిత్ర లో ఎవరూ చేయని విధంగా ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణం అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీ లకోసం పార్టీ తరుపున,ప్రజల పక్షాన, ప్రజల కొరకు పోరాడతాం అని తెలిపార ఈ కార్యక్రమం లో గోపవరం మండల అధ్యక్షుడు రవి చంద్రరెడ్డి,బద్వేలు మండల అధ్యక్షుడు, మల్లేశ్వర రెడ్డి,యం. వైసిపి సీనియర్ నేత రామ సుబ్బా రెడ్డి,యస్.సి సెల్ అధ్యక్షుడు పుల్లయ్య, మల్లేశు, కాలువ పల్లె వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డీప్‌ఫేక్ పెద్ద గొడ్డలిపెట్టు.. అడ్డుకోవాల్సిందే: చిరంజీవి

హైదరాబాద్ బ్యూరోచీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.

సీరియస్‌గా తీసుకున్నాం: సీపీ సజ్జనార్

మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు




గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు.

టాస్క్ ఫోర్స్ ఎస్సై సస్పెండ్‌పై...

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

### నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్31 : రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

# తెలంగాణ జాగృతి జనంబాటలో ఎమ్మెల్సీ కవిత

**మొంథా తుపాను రైతులు పరిస్థితి దయనీయం**
**నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు ఇవ్వాలని డిమాండ్.**
**చనిపోయిన కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ జాగృతి అండగా ఉంటుంది.**
**ఎమ్మెల్సీ కవిత**





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మక్తాపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పరిశీలించారు. రైతుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.మొంథా తుపాను కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి కొనుగోళ్లు జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ"వర్షాల కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవాలి. ఎకరాకు పది వేల రూపాయల పరిహారం సరిపోదు, కనీసం యాభై వేల రూపాయలు ఇవ్వాలి," అని డిమాండ్ చేశారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం, మక్తాపల్లి గ్రామంలో నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోలుకు ఎదురుచూస్తున్నారు. రాత్రి పడిన వర్షాల కారణంగా ధాన్యం తడిసి, మొలకలు రావడం ప్రారంభమైందన్నారు."తేమ శాతం 17లోపు ఉండాలని మిల్లర్లు కండిషన్లు పెడుతున్నారు. అది ఈ పరిస్థితుల్లో సాధ్యపడదు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలి," అని అన్నారు.కవిత , జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఐకేపీ సెంటర్లకు ధాన్యం తీసుకెళ్లడంలో రైతులకు అదనపు ఖర్చు అవుతోందని, కాబట్టి ప్రభుత్వం నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు."భూమి దస్తావేజులు లేవని కౌలు రైతుల ధాన్యం కొనకపోవడం తప్పు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలి,'' అని కవిత వ్యాఖ్యానించారు.వర్షాల కారణంగా ఇప్పటికే పంట నష్టాలు తీవ్రంగా ఉన్నాయని, చాలా జిల్లాల్లో కోతకు వచ్చిన వరి మీట మునిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు."రైతులు ఇప్పటికే కూలీల కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ ఇప్పటికీ ఇవ్వలేదు. పైగా వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి,'' అని కవిత హెచ్చరించారుశంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడి పరిశీలనమానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలోని కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏండ్లు అవుతోంది. రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మత్తడి రిపేరును యాది మరిచిందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హుజురాబాద్, మానకొండూరు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. మానకొండూరు లో మత్తడి ఉంటే హుజురాబాద్ లో నీళ్లు పారుతున్నాయి. అని గుర్తు చేశారు. రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే లు ఒకరు రిపేర్ చేయిస్తే ఒకరికి పేరు వస్తదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అని ఆరోపించారు.6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్ పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలి. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలి. డిమాండ్ చేశారు.రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా బాగు చేయాలి. కల్వల మత్తడి రిపేర్ కోసం సీఎం తో, ఎంపీ మాట్లాడాలి, ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని గుర్తు చేశారు.రాంపూర్, హుజురాబాద్ ,పీవీ ఊరు వంగరలో బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లో ఉంటూ చదువుతున్న శ్రీ వర్షిత అనుమానాస్పదంగా చనిపోయింది. శ్రీవర్షిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత. శ్రీవర్షిత మరణంపై స్పెషల్ ఎంక్వైరీ, సిట్ వేయాలని డిమాండ్. ఏడాదిన్నరలో వేల్ఫేర్ హాస్టల్స్ లో 110 మంది పిల్లలు పిట్టల్లాగ రాలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల మరణాలకు కారణాలు తెలుసుకొని వాటిని ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చనిపోవటానికి గంట ముందు కూడా శ్రీవర్షిత తమతో మాట్లాడిందని తల్లితండ్రులు చెబుతున్నారు.గంటన్నరలోనే ఇన్సిడెంట్ జరిగింది. టీచర్లు, పోలీసులు అసలు ఏమీ చెప్పలేదు. కనీసం అంబులెన్స్ ను కూడా పిలిపించకుండా పంపించారు. కచ్చితంగా ఇందులో ఏదో కుట్ర ఉంది. ఎంక్వైరీ చేయాల్సిన అవసరముంది. సంఘటన జరిగి 8 రోజులైనా ఒక పోలీసాఫీసర్ గానీ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ అధికారులు గానీ ఎమ్మార్వో గానీ రాలేదు. మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గం ఇది. నేను చూసుకుంటా అని ఆయన స్టేట్ మెంట్ ఇచ్చారు. ఇప్పటి వరకు కనీసం పట్టించుకోలేదు. అని మండిపడ్డారు.శ్రీ వర్షిత చదువుల్లో ఫస్ట్, స్కూల్ లీడర్ గా ఉంది. కలెక్టర్ తో అవార్డులు పొందింది. ఐఏఎస్, ఐపీఎస్ అవుతా అనే గోల్ పెట్టుకుంది అని అన్నారు. శ్రీ వర్షిత కుటుంబానికి అదే విధంగా చనిపోయిన పిల్లల తల్లితండ్రులకు న్యాయం జరిగే వరకు జాగృతి పిల్లల తల్లితండ్రులకు అండగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.మంత్రి తక్షణమే స్పందించి స్పెషల్ ఎంక్వైరీ చేయించాలి. ఏం జరిగిందో బయట పెట్టాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## అండర్ 17 బాలబాలికల కబడ్డీ పోటీలకు ఎంపిక



పెనుబల్లి, అక్టోబర్31( విజన్ ఆంధ్ర) పెనుబల్లి మండలం వి ఎం బంజర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో అండర్ 17మండల స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలకు శుక్రవారం ఎంపికలు జరిగాయి, కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఎస్ సత్యనారాయణ ప్రారంభించారు, ఈ ఎంపిక కార్యక్రమాన్ని ఫిజికల్ డైరెక్టర్ బండి రాము నిర్వాహణలో జరిగింది, ఈ పోటీలలో మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి బాలికలు 32 మంది, బాలురు 35 మంది పాల్గొనగా ఈ పోటీలలో బాలికలు 12 మంది బాలురు 12 మంది క్రీడాకారులు ఎంపిక కావడం జరిగింది, కబడ్డీ సెలక్షన్స్ లో జడ్పీహెచ్ఎస్ వి ఎం బంజర్ తొ పాటు, చింతగూడెం, కోంద్రుపాడు లింగగూడెం, తాళ్లపెంట, కేజీబీవీ ఉప్పల చిలక, ఎం జె పి లంకపల్లి,ఎం జె పి సత్తుపల్లి, టీజీ ఆర్డబ్ల్యూఎస్ అడవి మల్లేల, టిజీ మోడల్ స్కూల్ టేకులపల్లి, రమేష్ స్కై స్కూల్ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, కార్యక్రమంలో పాఠశాలల ఇంచార్జి వివి రామారావు, పెనుబల్లి మండల అన్ని యాజమాన్య పాఠశాలల్లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ మహోత్సవ వేడుకలు



కల్లూరు,అక్టోబర్31(విజన్ ఆంధ్ర)మున్సిపాలిటీ పరిధిలోని పునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ 52వ మహోత్సవ వేడుకలను కల్లూరు విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆర్సం చర్చి ప్రాంగణం లో అంగరంగ వైభవంగా పుణ్యత చిన్నతరేజమ్మ దేవాలయ 52వ వార్షికోత్సవ వేడుకలను అటహాసంగా నిర్వహించారు, ఆటపాటతో సందడి చేస్తూ తిరుగులకు స్వాగతం పలుకుతూ కల్లూరు విచారణ సంఘస్తులు, యువకులు, సిస్టర్లు గురువులకు ఘన స్వాగతం పలికారు, ప్రొవెన్షనల్ దివ్య బలి పూజను నిర్వహించి ప్రసంగించారు. తల్లి ప్రేమ గొప్పతనాన్ని మరియ తల్లి యొక్క విశేషాలను క్లుప్తంగా వివరించారు యేసునాధుడు సిలువపై మనల కోసం మన పాపాల కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేవుడని ఈ లోకానికి వెలుగై వచ్చి మన మధ్యలో ఉంటూ ప్రేమ అనురాగాలను నేర్పి తోటి వారితో ప్రేమగా ఉండాలి మనకు ఉన్నదాంట్లో ఇతరులకు సహాయపడాలి పేదలకు దానం ధర్మాలు చేయాలి నరహత్యలు చేయరాదు అంటూ అనేక ప్రేమను పంచి మన మధ్యలో ఉంటూ తాను పడిన కష్టాలు అనుభవించిన శ్రమలను కల్వరి గిరి కొండపై అతికిరాతంగా సిలువ వేసి ప్రాణ త్యాగం చేసిన మనకై మరణించి మన పాపాలను క్షమించి మనలకు నిత్యం పరలోక రాజ్యానికి అధిపతి నేనున్నానంటూ మనకు అనేక గొప్ప వెలుగులను, అద్భుతాలను, రోగులను తాకి మంచి వ్యక్తులుగా మార్చి, గొప్ప విశేషాలను అద్భుతాలను సృష్టించిన ఒకే ఒక వ్యక్తి ఆయనే యేసుక్రీస్తు అని అన్నారు, అనంతరం కల్లూరు విచారణ పరిధిలోని గ్రామాల ప్రజలకు మహా అన్న ప్రసాదములను అందించారు.అనంతరం అంబేద్కర్ నగర్లోని పురవీధులలో పునీత చిన్నత రేజమ్మ స్వరూపాన్ని, మరియమాత స్వరూపాన్ని, భక్తులు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్ర– తెలంగాణ రాష్ట్రాల కౌన్సిలర్ రెవ. ఫా. ధనరాజ్, రెవరెండ్ ఫాదర్ విజయ్, రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్, రెవరెండ్ ఫాదర్ మ్యారియో, రెవరెండ్ ఫాదర్ రాజు, రెవరెండ్ ఫాదర్ మనోజ్, ఉపదేశకులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇంద్రేశంలో అక్రమ కట్టడాలపై దృష్టి సాధించిన మున్సిపాలిటీ

- **రికార్డులు పరిశీలించి, నోటీసులు జారీ చేసిన అధికారులు**
- **ఓవైపు భయం నటిస్తున్న బిల్డర్లు మరోవైపు అధికారులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు...**
- **ఇష్టానుసారంగా చెలరేగిపోతున్న బిల్డర్ల మాఫియా**
- **240 గజాల స్థలంలో మర్చిపోయిన కానరాని నిబంధనలు**



పటాన్ చెరు, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర):పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో భూమికి మంచిగిరాకీ ఉంది. నగరానికి శివారు ప్రాంతం కావడం, ఐటి రంగానికి అనువుగా ఉండటంలో ఇక్కడ ఇంటి కిరాయిలకు మంచి డిమాండ్ ఉంది. ఇదే ఇప్పుడు ఇక్కడి బిల్డర్లకు వరంగా మారింది. దీంతో ఇంద్రేశంలో బిల్డర్ల మాఫియా రెచ్చిపోతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఇళ్లను నిర్మిస్తున్న బిల్డర్లు అడ్డు అదుపు లేకుండా దోపిడి చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఇంద్రేశంలో అక్రమ కట్టడాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలుసుకున్న మున్సిపాలిటీ అధికారులు, రికార్డులను క్షుణంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇళ్లకు సంబంధించి నోటీసులు జారీ చేశారు. అంతేకాదు రెండు వారాల క్రితం పాక్షికంగా కూల్చివేతలు కూడా చేపట్టారు. మున్సిపల్ అధికారులు అక్రమార్కులపై కొరఢా ఝుళిపిస్తుంటే, ఏ మాత్రం బిల్డర్లు భయపడటం లేదు. దీంతో అధికారులు నోటీసులు ఇవ్వడంతో ఒక్కసారిగా ఉక్కిపడ్డా బిల్డర్లు, సంబంధిత శాఖ అధికారులను ఎలాగైనా ప్రసన్నం చేసుకుని, తమ మాఫియాకు అడ్డు తగలకుండా చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారంజి ప్లస్ టూ అనుమతితో బహుళ అంతస్థుల భవనాలుఃఇంద్రేశం పరిధిలో గతంలో తీసుకున్న అనుమతులతో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు తమను ఆపేది ఎవరు అన్నవిధంగా రెచ్చిపోతున్నారు. . 240 గజాలలో అటు గ్రామ పంచాయతీ, ఇటు మునిసిపల్ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కుతూ నిర్మాణాలు జరుగుతున్నాయి. కనీసం వాటిని ఆపడానికి కూడా ప్రయత్నించకపోవడం దారుణం. స్లాబ్ స్లాబుకు రేటు కట్టి మరి నిర్మాణదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణదారులు జి ప్లస్ టు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరైతే అధికారులకు ముడుపులు ముట్టజెప్పి 150 గజాల స్థలంలోనే సెల్లార్లు తీసి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.ఇంద్రేశం పరిధిలో ఇలాంటి నిర్మాణాలు అనేకం...అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలిఇంద్రేశంలో అనుమతులు లేకుండా నిబంధనలను పాటించకుండా చేపడుతున్న ఇంటి నిర్మాణాల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. ఇళ్లు నిర్మిస్తున్న బిల్డర్లపై కేసులు పెట్టాలని, వారిచ్చే చిల్లరకు ఆశపడకుండా ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని కోరుకుంటున్నారు. నిబంధనల ప్రకారం మున్సిపాలిటీలలో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించకూడదు. కానీ, ఖాళీ స్థలాలు, పాత ఇళ్లను స్థిరాస్తి వ్యాపారులు కొనుగోలు చేసి వాటిల్లో యదేచ్ఛగా నిర్మాణాలు చేసి, వాటిని అమ్మేసి, సొమ్ము చేసుకుంటుడం, దీంతో ఆయా ఇళ్లు కొన్నవారు తరువాత అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్లు కొనుగోలు చేసేవారు కూడా నిబంధనలకు అనుకూలంగా ఇళ్లు నిర్మించారా లేదా అని సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# అంచనాలు కాదు పరిహారమివ్వండి

**–రైతులను తీవ్రంగా నష్టపరిచిన అతివృష్టి**
**–రైతు సంఘం సమావేశంలో బాగం**



ఖమ్మం ఆర్ సి. అక్టోబర్31 (విజన్ ఆంధ్ర) రైతాంగం దెబ్బతిన్న ప్రతిసారి పంటల నష్టపరిహారం అంచనా వేయడం వరకేపరిమితమవుతున్నారని పరిహారం పరిహాసంగా మారుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. ప్రకృతి విపత్తు ఏర్పడిన ప్రతిసారి పాలకులు పంటల అంచనాలంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్య –అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది అతివృష్టి రైతులను తీవ్రంగా నష్టపరిచిందన్నారు. మొన్నటి వరకు అతివృష్టి కారణంగా మెట్ట పంటలైన పత్తి, అపరాలు, ఉద్యానవన పంటలు దెబ్బతినగా మొంథా తుఫాన్ కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు రూ.30వేల పైబడి పెట్టుబడులు పెట్టారని తీరా కోతకు వచ్చే సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పూర్తిగా నేలవాలిందన్నారు. భారీ వర్షాల కారణంగా నదులు, వాగుల పరివాహక ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. పెట్టుబడులు పెరిగి దిగుబడులు తరిగి రైతులు నష్టపోతున్నారని ప్రకృతి సైతం రైతులపై పగబట్టినట్లుగా ఉందని హేమంతరావు తెలిపారు. ప్రకృతి విపత్తులు సంభవించగానే నష్టం అంచనాలను వేస్తున్నామంటూ పాలకులు ప్రకటనలను జారీ చేస్తున్నారని కాని పరిహారం మాత్రం అందించడం లేదన్నారు. గడిచిన రెండేళ్లలో పలుమార్లు ప్రకృతి విపత్తులు –సంభవించాయని ఆయన తెలిపారు. ఈ ఏడాది పత్తి రైతులను ఆదుకోవాలనే డిమాండ్ డిమాండ్గానే మిగిలిందని ఇప్పుడు వరి రైతులకు ఆ పరిస్థితి తీసుకు రాకుండా వెంటనే పరిహారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత



జగిత్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) :జగిత్యాల జిల్లా కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాలతో పాటు నాచుపెల్లి, పూడూరు గ్రామాల్లోని ప్యాక్స్, ఏఎంసి, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్ఫలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.ఈ తనిఖీ లో ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) :జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి వారు పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుందని అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా ప్రభాకర్ సేవలను కొనియాడారు అనంతరం ప్రభాకర్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు, తిరుపతి, ఉపాధ్యాయులు శోభన్, అనిత, వేణు గోపాల్, మహేందర్, రమేష్, ఆలీం, వాసు, తిరుపతి, అక్బర్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



సత్తుపల్లి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)సత్తుపల్లి పట్టణం లో జేవీర్ పార్క్ ఎదురుగా గల హరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా టీజీఐడీసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు స్వామి కుటుంబ సభ్యులు చేతులమీదుగా తాంత్రిక పద్ధతిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి గురు స్వామి మరియు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వెంకట్ సురేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవం గా నిర్వహించడం జరిగినది.కేరళ డప్పు వాయిద్యాలు, గుడి అలంకరణ, విజయబాబు స్వామి కుటుంబ సభ్యుల చే జరిపించిన పడిపూజకు భారీ సంఖ్యలో హాజరైన స్వాములు, భక్తులు కరతాళ ధ్వనులతో స్వామిని కీర్తించడం అత్యంత ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , అలయ కమిటీ, సభ్యులు అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలు, భక్తులు, పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(విజన్ఆంధ్ర)కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వదేశీ సంస్థానాల విలీకరణకు కృషిచేసిన ఉక్కుమనిషి అని, మొదటి ఉప ప్రధానిగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులతో మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో " దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ స్వయంగా అంకితం కావాలని " జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఆ తర్వాత కళాశాల నుండి జాతీయ రహదారి వరకు వాలంటీర్లతో జాతీయ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య, ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ సుధాకర్, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం జయప్రకాష్ ,హిందీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు ,ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ అధికారి డాక్టర్ పి రాజగంబీర్ రావు, రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, మూడవ యూనిట్ అధికారిణి డాక్టర్ బి శారద, కామర్స్ అధ్యాపకురాలు కవిత, వాలంటీర్లు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మనోహర్ ను పరామర్శించిన జాన్ వెస్లీ



ఖమ్మం, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)ఇటీవల బైక్ స్కిడ్ అయ్యి కాలుకు గాయమై ఇంటి వద్ద ఖమ్మంలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ను సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారులి ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గాయంతో బాధ పడుతున్న మనోహర్ త్వరగా కోలుకొని తిరిగి ప్రజా పోరాటాల్లోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన్ను పరామర్శించిన వారిలో ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, ఏ జే రమేష్, KVPS జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, వెంకట్, మందుల వెంకన్న, కుటుంబ సభ్యులు నందిపాటి పావని, గుజ్జునూరి సతీష్, స్వప్న, మర్రి బాబూరావు తదితరులున్నారు. తన ఇంటికి వచ్చి పరామర్శించిన రాష్ట్ర నాయకత్వానికి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షంలో వేగంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు

### సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలో మొంథా తుఫాను ప్రభావంతో దాదాపు 10 కోట్ల మేర నష్టం వాటిల్లిందని , ఎక్కడ విద్యుత్ అంతరాయం లేకుండా , ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని రేయింబవళ్లు భారీ వర్షంలో పని చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు నీట మునిగిన 249ట్రాన్స్ఫార్మర్లలలో 246 సరిచేశామని , నీట మునిగిన సబ్ స్టేషన్ లు 8 ఉండగా అందులో 6 సబ్ స్టేషన్ లు పునరుద్ధరించామని , మిగత 2 సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించామని సీఎండీ పేర్కొన్నారు . 33 కెవి ఫీడర్లు 44 ప్రభావితం కాగా 44 పునరుద్ధరించామని, అలాగే 11 కెవి ఫీడర్లు 116 కు 116 పునరుద్ధరించామని చెప్పారు . 428 స్థంబాలు దెబ్బతిన్నాయని చెప్పారు. గత రెండు రోజులుగా వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా పరిస్థితులను, పునరుద్ధరణ చర్యలను నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న సీఎండీ, ఈ క్రమంలో శుక్రవారం హన్మకొండ డివిజన్ పరిధిలోని నీట మునిగిన గోపాల్ పూర్ , యాదవ నగర్ సబ్ స్టేషన్ లను సందర్శించారు . గోపాల్ పూర్ , యాదవ నగర్ సబ్ స్టేషన్ ప్రాంతాలకుప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించామని తెలిపారు . తరచుగా నీట మునిగే సబ్ స్టేషన్ లను మార్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు . అలాగే 100 ఫీట్ రోడ్ లోని ప్రగతి నగర్ కాలనీలో పర్యటించారు . నేరుగా అక్కడ జరుగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు . అనంతరం మచిలీ బజార్ సెక్షన్ లోని కాపు వాడ లో జరుగుతున్న విద్యుత్ పునరుద్ధరణ పనులను స్వయంగా పర్యవేక్షించారు భారీ వర్షంలో సైతం మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి ప్రతి ఒక్కరు ఆహర్నిశలు కష్టపడి పనిచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించిన అందరికి సీఎండీ అభినందనలు తెలిపారు . అలాగే అందరు అప్రమతంగా ఉండాలని ఈ సందర్భాంగా సూచించారు. సీఎండీ వెంట డైరెక్టర్ ఆపరేషన్ టి . మధుసూదన్ , హన్మకొండ ఎస్ఈ పి . మధుసూదన్ రావు , హన్మకొండ డి.ఈ సాంబ రెడ్డి , దర్శన్ కుమార్ , ఏ.డి ఈ మల్లికార్జున్ , ఏ.ఈ లు తదితరులు ఉన్నారు .

## నేరం చేస్తే శిక్ష తప్పదు గడిచిన పది నెలల్లో 103 కేసుల్లో నిందితులుగా ఉన్న 124 మందికి జైలు శిక్షలు

**నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన ఎస్ పి అశోక్ కుమార్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) :కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం రోజును జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీ లను అభినదించి శాలువలతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయ తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినందనీయమని అన్నారు. పోలీస్ అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. గడిచిన పది నెలల్లో 103 కేసుల్లో నిందితులుగా ఉన్న 124 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు. ఇందులో 21 మంది ని%శీ%దితులకు జీవిత జీవిత ఖైదు, 6గురు ని%శీ%దితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష, 6గురు నిదితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష లు విధించడం జరిగిందని అన్నారు. పై కేసుల్లో నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు జె.మల్లికార్జున్ పీపీ పీడీజే కోర్ట్, జగిత్యాల,కె.మల్లేశం,ఆడిషనల్. పీపీఐ ఏ డి జె కోర్ట్ జగిత్యాల, సి హెచ్.రామకృష్ణ రావు స్పెషల్ పీపీ. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్, జగిత్యాల,బి. రాజేష్, ఏపిపి ఐ ఆడిషనల్ కోర్ట్, జగిత్యాల,జి.ప్రణయ్, ఏ జీ జీ, జె ఎఫ్ సి ఎం కోర్ట్, మెట్టుపల్లి లను అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ బి డిఎస్పీ వెంకటరమణ ,సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ , రఘు చందర్, రాములు, రంగారెడ్డి, పిపీలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ 106 వ. వ్యవస్థ దినోత్సవం

**- దేశ స్వతంత్ర ఉద్యమంలో 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించింది**

**ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి. ఎల్ నరసింహారెడ్డి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(విజన్ఆంధ్ర)ఏఐటీయూసీ 106 వ. వ్యవస్థ దినోత్సవం శుక్రవారం కామారెడ్డి వాటర్ సెక్షన్ కోర్టు రోడ్డు వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వి. ఎల్ నరసింహారెడ్డి జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ 105 సంవత్సరాలనుండి 106 సంవత్సరాల్లోకి అడుగుపెట్టిందని దేశ స్వతంత్ర ఉద్యమంలో 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిందని ఆయన అన్నారు. దేశ స్వతంత్రంలో నాటి బ్రిటీష్ ప్రభుత్వంలో కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన చరిత్ర ఏఐటీయూసీదని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోట్లుగా చేయడం సరికాదని 44 కార్మిక చట్టాలను నాడు పార్లమెంటులో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జరిగిందని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని. కనీస వేతనం 26 వేల కార్మికులకు పని భద్రత కల్పించాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలి. అనేక రంగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని. 106. వ. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు. వి ఎల్ నరసింహారెడ్డి ఏఐటియుసి జిల్లా కార్యదర్శి. పి బాలరాజ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్. మున్సిపల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కామారెడ్డి పట్టణ కార్యదర్శ నర్సింగ్ రావు, ఆర్ లక్ష్మణ్, జి రాజు, సుదర్శన్ ,రాజిరెడ్డి, ఎండి కరీముద్దీన్, బి గంగాధర్, పి శ్రీనివాస్, ప్రకాష్, బాల్రాజ్, సిహెచ్ స్వామి, సిహెచ్ రాజు, ఎండి ఇబ్రహీం, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే శ్రీనివాస్, ఎం డి. రఫిక్, సంతోష్ శ్రీనివాస్, సివిల్ సప్లై నాయకులు శ్రీనివాస్, ఏం సంతోష్, మహిపాల్ 106 ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం లో వివిధ కార్మిక సంఘ నాయకులు కామారెడ్డి కేంద్రంలోని పాత వాటర్ సెక్షన్ వద్ద జెండా ఆవిష్కరణలు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



ఖమ్మం, అక్టోబర్ 31.( విజన్ ఆంధ్ర)దేశాన్ని ఏకం చేసిన పటేల్ను కాంగ్రెస్ చరిత్రలో అణగదొక్కింది ,స్వాతంత్ర్యానంతరం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, కుటుంబపరమైన రాజకీయాల పట్లే కాంగ్రెస్ దృష్టి పెట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే హైదరాబాద్ భారత్లో విలీనం కాలేదు. కానీ కాంగ్రెస్ అతని పేరును కూడా చెప్పటానికి సంకోచించింది. బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉంటే, పటేల్ విగ్రహం కూడా కట్టబడేది కాదు," అని విమర్శించారు. పటేల్ చరిత్రను తిరిగి వెలుగులోకి తెచ్చిన బీజేపీ, ఆయన విలువలను కాపాడడమే తమ కర్తవ్యం అని వారన్నారు. దేశాన్ని ఏకం చేసిన పటేల్ను చరిత్ర పుస్తకాల చివరి పేజీల్లో నెట్టేసింది కాంగ్రెస్. స్వాతంత్ర్యం తర్వాత ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఒక కుటుంబానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది. పటేల్ దృష్టి, దృఢసంకల్పం లేకపోయి ఉంటే ఈ దేశం నేడు ఒకే జెండా కింద నిలబడేది కాదు" అని వ్యాఖ్యానించారు. దేశం ఐక్యతకు ప్రతీక అయిన పటేల్ విగ్రహాన్ని కట్టింది బీజేపీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పాలనలో ఆయన పేరుతో ఒక్క స్మారక చిహ్నం కూడా కట్టలేదు. చరిత్రను వక్రీకరించే పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోయింది," అని ఆరోపించారు. కాంగ్రెస్ చరిత్రలో పటేల్ పాత్రను కావాలనే నీరుగార్చింది. కారణం, ఆయన నిర్ణయాత్మక ధోరణి, గాంధీ తర్వాత ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఆయనకున్న స్థానం కాంగ్రెస్ కుటుంబానికి అసౌకర్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. పటేల్ చూపిన ఐక్యత మార్గమే నేటి వికసిత భారత్కు మార్గదర్శనం చేస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. "ఐక్యత అనేది కేవలం నినాదం కాదు %-% అది త్యాగం, సంకల్పం, నిబద్ధత ఫలితం. నేటి ప్రభుత్వం అదే దారిలో నడుస్తూ, ప్రజల కలలను సాకారం చేసేందుకు మౌలిక వసతులు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తోంది," అని తెలిపారు.

## కామారెడ్డి జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై నిర్లక్ష్యం

### 125 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్రా):ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 125 మంది పంచాయతీ కార్యదర్శులు, ఐదుగురు మండల పంచాయితీ అధికారులకు జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇంత వరకు పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం తక్కువ స్థాయిలో నమోదు కావడంతో కలెక్టర్ నోటీసులు జారీ చేశారు. కార్యదర్శులతో పాటు జిల్లాలోని ఐదు మంది ఎంపీఓలకు కూడా శ్రీముఖం అందుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా కార్యదర్శులు గ్రామాల్లో నివాసం ఉండక పోగా పట్టణ ప్రాంతాల్లో ఉంటూ చుట్టపు చూపులా తాము పని చేసే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు. దీంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయమై లబ్ధిదారులను ప్రోత్సహించి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది. ఈ కారణంగానే అనేక గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం నత్త నడకన సాగుతున్నాయి. దీంతో కలెక్టర్ సంబంధిత ఎంపివోలు, కార్యదర్శులకు నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

## ఐక్యత తో జీవిస్తే, శాంతిలభిస్తుంది షేక్ అబ్దుల్ బాసిత్

ఖమ్మం అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)సాటి మనుషులతో మనం వ్యవహరించి తీరే నిజమైన ఆధ్యాత్మికత ఆరాధన అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం నమాజ్ సందర్భంగా స్థానిక గణేష్ టెంపుల్ మదుర బస్తీ లోని "మస్జిద్ ఎ వహీద్ " లో ఆయన మాట్లాడుతూ, మానవులందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, విశ్వ మానవులంతా ఆయన వాసులే అని, వారి పట్ల మంచితనం తో ప్రేమానురాగాలతో మసలు కోవడమే నిజమైన ఆరాధన, భక్తి అని అన్నారు. తన చేతలతో, మాటలతో, చివరికి సైగలతో సాటి మనిషిని బాధ పెట్టడం మహా పాపం అని ప్రవక్త ముహమ్మద్ సెలవిచ్చారు అని తెలిపారు. తన పోరుగు వారి కష్టాలను దూరం చేస్తే ఆ పై వాడు మన కష్టాలను దూరం చేస్తాడని, "నేల పై ఉన్న వారిని కరుణించు. నింగి లో ఉన్న వాడు నిన్ను కరుణిస్తాడు" అని తెలిపి సమాజ సేవ నిజమైన భక్తి అని ప్రవక్త ముహమ్మద్చాటి చెప్పారు. ఈ జీవితం శాశ్వతం కాదు అసలు జీవితం మరణానంతరం జీవితం. ఆ జీవితం సుఖమయం సంతోషకరం గా ఉండాలి అంటే మన చుట్టూ ఉన్న మానవులతో మంచితనం తో వ్యవహరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చెడుకు దూరంగా ఉంటూ, మంచిని వ్యాపింప చేయాలన్నది అల్లాహ్ ఆదేశం అని , దానిని అందరూ పాటిస్తే సమాజం ఆనందాల హరివిల్లు అవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి పట్టణ అధ్యక్షుడు షారుఖ్ యజ్దాని. గాజి సలావుద్దీన్, యూసుఫ్ ఖాన్, జబ్బార్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఏక్తా దివాస్: హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ' ఏడు జోన్లలో నిర్వహణ

హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)భారతదేశ ఉక్కు మనిషి, అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా 'రాష్ట్రీయ ఏక్తా దివాస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం)గా జరుపుకుంటున్న సందర్భంగా, హైదరాబాద్ సిటీ పోలీస్లు ఈరోజు (31.10.2025) ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' ని ఘనంగా నిర్వహించినారుఈ రన్ ముఖ్యంగా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్, హైదరాబాద్తో పాటు సిటీ పోలీస్ పరిధిలోని ఏడు జోన్లలో ఘనంగా నిర్వహించినారు. భారతదేశ రాజకీయ ఏకీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన అద్భుతమైన కృషిని స్ఫూర్తిగా తీసుకుని, దేశ సమైక్యత, సమగ్రత మరియు భద్రతకు కట్టుబడి ఉన్నామని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటి చెప్పడం జరిగింది. ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో సుమారు 5000 మంది పౌరులు, రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ కొణిదెల చిరంజీవి (మాజీ కేంద్ర మంత్రి మరియు సినీ హీరో) ముఖ్య అతిథి, మరియు శ్రీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, తెలంగాణ) లు హాజరైనారు. వీరితో పాటు శ్రీ. సందీప్ శాండిల్య (రిటైర్డ్ ఐపిఎస్, డైరెక్టర్ ఈగల్), శ్రీ. యం.యం. భగవత్ ఐపిఎస్, (అడిషినల్ డిజిపి ఎల్. అండ్ ఓ తెలంగాణ), శ్రీ వి.సి. సజ్జనార్ (కమిషనర్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్), శ్రీ. తఫ్సీర్ ఇకుబాల్ ఐపిఎస్( జాయింట్ సిపి లా అండ్ ఆర్డర్), శ్రీ. డి. జోయల్ డెవిస్



ఐపిఎస్( జాయింట్ సిపి ట్రాఫిక్), శ్రీమతి కె. శిల్పావల్లి ఐపిఎస్( డిసిపి సెంట్రల్ జోన్), శ్రీమతి కె. అపూర్వారావు ఐపిఎస్( డిసిపి స్పెషల్ బ్రాంచ్), శ్రీమతి ధార కవిత (డిసిపి, సైబర్ క్రైమ్), శ్రీమతి లావణ్య నాయక్ జాదవ్ (డిసిపి, వుమెన్ సేఫ్టీ) మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి మరియు సినీ హీరో శ్రీ కొణిదెల చిరంజీవి గారు మాట్లాడుతూ:సర్దార్ పటేల్ గారి దృఢ సంకల్పం, విజన్ మరియు కార్యదీక్షత నేటి తరానికి ఆదర్శనీయం అని అన్నారు. 560 ముక్కలైన దేశాన్ని ఒక్కటి చేసి, 'వన్ నేషన్' ని మనకు అందించిన గొప్ప వరం సర్దార్ పటేల్ అని తెలిపారు. 'యూనిటీ ఇన్ డైవర్సిటీ' అనే పటేల్ సందేశాన్ని పోలీసులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం. మరియు 'డీప్ ఫేక్' అనేది పెద్ద గొడ్డలిపెట్టు లాంటిదని, ఈ సమస్యను డీజీపీ మరియు హైదరాబాద్ సీపీ సజ్జనార్ గారు సీరియస్గా తీసుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని ధైర్యం చెప్పారు. శ్రీ బి. శివధర్ రెడ్డి, ఐపీఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (%ణ+ూ%), తెలంగాణ గారు మాట్లాడుతూ:ఇది కేవలం 'పరుగు' మాత్రమే కాదు, అందరూ జాతీయ ఐక్యత కోసం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన కార్యక్రమం. సర్దార్ వల్లభాయ్ పటేల్ తన పట్టుదలతో 560కు పైగా ముక్కలైన సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి దేశాన్ని బలోపేతం చేశారని కొనియాడారు. శ్రీ వి.సి. సజ్జనార్, ఐపీఎస్, కమిషనర్ ఆఫ్ పోలీస్ , హైదరాబాద్ గారు మాట్లాడుతూ:యవత సర్దార్ వల్లభాయ్ పటేల్ను ఆదర్శంగా తీసుకుని మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని తెలిపారు. సైబర్ నేరాల విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దు. ముఖ్యంగా, 'డీప్ ఫేక్' అంశాన్ని సీరియస్గా తీసుకుని సైబర్ నేరస్థుల మూలాలపై దృష్టి సారించాము. పిల్లలు 5,000 ,10,000 కోసం సైబర్ నేరస్థులకు మ్యూల్ అకౌంట్స్ ఇవ్వడం వల్ల వారు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ఈ కార్యక్రమములో హైదరాబాదు సిటీ పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరు పాల్గోన్నారు.

## నేషనల్ క్విజ్ కాంపిటీషన్ లో ప్రతిభ కనపరిచిన తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర) హెచ్ఐవి / ఎయిడ్స్, టీబీ, మలేరియా, హెచ్ డి ఎస్ ఏ జి , హెచ్ సి వి మరియు ఇతర ఆరోగ్య అంశాలపైన నేడు నాగాలాండ్ లోని దిమాపూర్ లోని ట్రెస్తో కాలేజీ లో 4 రాష్ట్రాలతో నేడు నేషనల్ స్థాయి క్విజ్ కాంపిటీషన్ నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ )ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దీనిలో హనుమకొండ గౌట్. హై స్కూల్ కడిపికొండ విద్యార్థిని మాటేటి దీక్ష ప్రథమ స్థానాన్ని సాధించి అడిషనల్ సెక్రెటరీ డైరెక్టర్ జనరల్ నాకో. హకేళి జీమోమి ఐఏఎస్ చేతులమీదుగా లక్ష రూపాయల కాష్ ప్రైజ్ మరియు ట్రోఫీ ని బహుమతి గా పొందిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.ఏ.అప్పయ్య అభినందనలు తెలియజేయడం జరిగింది.జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అన్ని రాష్ట్రాలతో పోటీ పడి నేడు మన హనుమకొండ విద్యార్థి ప్రథమ స్థానాన్ని సాధించడం జిల్లా గర్వకారణంభావిస్తున్నామని అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ టి మదన్మోహన్రావు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి పాల్గొన్నారు.

## గురుకుల విద్యాసంస్థల్లో అవుట్సోర్సింగ్ నియామకాలకు దరఖాస్తులు చేసుకోండి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ పరిధిలోని మహబూబ్నగర్ రీజియన్కు చెందిన బాలానగర్, నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి, పాఠశాలల్లో అవుట్సోర్సింగ్ పద్ధతిలో సిబ్బంది నియామకాలు చేపట్టనున్నారు.ఈ నియామకాల కింద మెస్ హెల్పర్స్ (3 పోస్టులు) మరియు స్టూడెంట్ కౌన్సిలర్ (1 పోస్టు), బాలానగర్ స్టూడెంట్ కౌన్సిలర్ (1 పోస్టు) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు గురుకుల విద్యాసంస్థల ప్రాంతీయ అధికారి కె. సుధాకర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తులు 01.11.2025 నుండి 08.11.2025 వరకు స్వీకరించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణయించిన విధంగా దరఖాస్తులు అదే పాటశాలలో సమర్పించాలని సూచించారు. 08.11.2025 న సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని పేర్కొన్నారు. అర్హతలు, అర్హత రుసుము మరియు ఇతర వివరాలకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకునే వారు మహబూబ్నగర్ గురుకుల ప్రాంతీయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.సమాచార కోసం ఫోన్ నంబర్లు: 9704244232, 08549274100.

## మహిళ కడుపులో ఐదు కేజీల కణితి తొలిగింపు

### ప్రభుత్వ వైద్యులకు అభినందనలు



కల్లూరు,అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)పట్టణం లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాలలో వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయ అధికారి రాజశేఖర్ గౌడ్ వైద్యులు,డాక్టర్ రమేష్, డాక్టర్ అశోక్ శుక్రవారం ప్రాంతీయ వైద్యశాలలో ఒక పేద మహిళలకు అరుదైన ఆపరేషన్ చేసి ప్రాణాన్ని రక్షించారు.తల్లాడ మండలం రంగం బంజర కు చెందిన సంఘసాని జానకమ్మ కు భర్త శేషయ్య ముగ్గురు పిల్లలున్నారు,అయితే గత సంవత్సరం నుంచి ఆమె కడుపునొప్పితో గ్యాస్ ట్రబుల్ తో బాధపడుతుంది. చాలా ఆసుపత్రులు తిరిగిన తగ్గకపోవడం వలన కల్లూరు లోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో వైద్యులు రమేష్ ను బంధువులు సహాయంతో సంప్రదించగా డాక్టర్ రమేష్ వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం స్కానింగ్ రిపర్ చేయగా ఆమె కడుపు లోపల ఐదు కేజీల కనితి ఉన్నట్లు తేలడంతో శుక్రవారం ఉదయం సమయంలో ఆపరేషన్ చేసి ఐదు కేజీలు కణితి బయటకు తీశారు. భర్త కూలి నాలి చేసుకుని రెక్కాడితే డొక్కాడని కుటుంబము నిరుపేద కుటుంబం కావడంతో వారు కన్నీరు పెడుతూ ఆసుపత్రి డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పేద మహిళలకు ప్రాణాన్ని నిలిపిన వైద్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. విధాన పరిషత్ జిల్లా సమన్వయ అధికారి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూవైద్యులు త్వరలో కల్లూరు లోని అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని ప్రస్తుతానికి పలు రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. పేద కుటుంబంలోఅరుదైన ఆపరేషన్ చేసి ప్రాణాన్ని రక్షించిన వైద్యులు రమేష్, అశోక్ ,రాజశేఖర్ గౌడ్, లకు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లబభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజు షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థుల్లో ఆరోగ్య స్ఫూర్తి, సేవా మనోభావం పెంపొందించడమే తమ ఉద్దేశమని ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసి నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలకు రూ. 37.40 కోట్లు మంజూర

### టీజీఐసీసీ చైర్ పర్సన్ నిర్మల, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో అక్టోబర్ 31సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల సదాశివపేట సంగారెడ్డి మున్సిపాలిటీలకు జగ్గారెడ్డి కోరిన వెంటనే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు.టీజీఐసీసీ చైర్ పర్సన్ నిర్మల, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అభ్యర్థనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న సంగారెడ్డి సెగ్మెంట్ పరిధిలోని సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు అందించాలని ఇటీవలే నిర్మల, జగ్గారెడ్డి లు సీఎం రేవంత్ ని కలిసి చెప్పారు. వీరి వినతితో సీఎం ఆదేశాలతో ప్రభుత్వం రెండు మున్సిపాలిటీలకు రూ.37.40 కోట్లు మంజూరు చేసింది. మంజూరైన నిధులతో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు జగ్గారెడ్డి చెబుతున్నారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవల్మెంట్ ఫండ్ కింద ఈ నిధులు విడుదల కాగా మున్సిపాలిటీలో పలు పనులు చేపట్టనున్నారు. సదాశివపేటమున్సిపాలిటీలో...సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణం, ఊబ చెరువు సుందరీకరణకు రూ . 1.5 కోట్లు, గాంధీ చౌక్ సుందరీకరణకు రూ. 50 లక్షలు అయ్యప్ప టెంపుల్ నుంచి పీఎస్ఎంఎల్ వరకు సెంట్రల్ మీడియం, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.1.6 కోట్లు వినియోగించనున్నారు. అలాగే డబుల్ బెడ్ రూం పరిసరాల్లోకనీసౌకర్యాలకు రూ. 50 లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో హై మాస్ట్ లైటింగ్ కోసం రూ.30 లక్షలు, గురు నగర్ కాలనీ లో పార్క్ డెవల్మెంట్ కోసం రూ. 50 లక్షలు వెచ్చించనున్నారు.సంగారెడ్డిమున్సిపాలిటీలో...విలీన గ్రామాల్లో సీసీ రోడ్లకు రూ.2 కోట్లు, మున్సిపాలిటీ పరిధి లో ఇంటర్నల్ సీసీ రోడ్లుకు రూ. 8.26 కోట్లు, వరద నీరు మళ్లింపుకు ప్రత్యేక డ్రైన్ ల నిర్మాణం కోసం రూ. 5.09 కోట్లు, పార్క్ ల అభివృద్ధి కోసం రూ.1.35 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 2 కోట్లువినియోగించనున్నారు. నిధుల విడుదలతో నిర్మలా జగ్గారెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు.

## స్వాగతం పలికిన మంత్రి సురేఖ, డిప్యూటీ స్పీకర్, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్న ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరారు.

## విద్యార్థులు సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలి

### పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)విద్యార్థులు తమ సామర్థ్యాలు పెంచుకునేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం ఆమె నారాయణ పేట జిల్లాలోని ఉట్కూరు మండలం కేంద్రంలోని మండల ప్రాథమిక సిపిఎస్ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వివరాలను హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారువిద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అందులో భాగంగా నాలుగో తరగతి విద్యార్థుల తరగతి గదిలో ఉపాధ్యాయురాలుగా మారి విద్యార్థులచే గణితం ప్రశ్నలను బోర్డుపై ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టారు. అక్కడ ఉన్న విద్యార్థులు లెక్కలను ఎంతో చాకచక్యంగా చేయడంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. రెండో తరగతి విద్యార్థులకు జాలిఫొనిక్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా ఆంగ్ల విషయంలో నైపుణ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు సౌండ్ ఆధారంగా ఆంగ్ల పదాలను చదివారు. జిల్లాలో యంగ్ ఓటేటర్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పిక్చర్ రీడింగ్ ద్వారా షోకేస్ నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అనుపస్థితి పట్ల ఆసనం వ్యక్తం చేస్తూ హాజరు శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని హెచ్ ఎం ను ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని నాణ్యత పాటించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలకు రాని తోటి స్నేహితులను ఇంటి దగ్గరికి వెళ్లి వాళ్లను కూడా పాఠశాలను తీసుకురావాలని ఆమె సూచించారు. విద్యార్థులు పాఠశాలకు వస్తేనే విద్యార్థుల నైపుణ్యం మెరుగు అవుతుందన్నారువిద్యార్థులకు యూనిఫార్మ్ వచ్చాయా లేదా ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూల్ యూనిఫామ్ ను ఇవ్వాలన్నారు. తర్వాత పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్వాడీ 4, 12 సెంటర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్ వాడీ టీచర్ ఆలస్యంగా రావడంపై వివరణ కోరగా మీటింగ్ కు వెళ్ళి రావడం వల్ల ఆలస్యం అయిందని టీచర్ సంజాయిషీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, సి ఎం ఓ రాజేంద్రకుమార్ ,మండల విద్యాశాఖ అధికారి మాధవి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కుసుమ పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.

## మెంత తుఫాన్ బాధితులను రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో నివేదిస్తాం

### గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించాలి. నాగర్కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 31జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం, విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించి నష్టనివారణ చర్యలను పరిశీలించారు.మొంథా తుఫాను కారణంగా తీవ్ర వర్షాలు కురవడంతో నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ పరిధిలోని మార్లపాడు తండా పూర్తిగా జలమయమైంది. సుమారు 350 కుటుంబాలు, 638 మంది జనాభా ఉన్న ఈ గ్రామం వరద జలాల చుట్టుముట్టడంతో ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.ఈనెల 28న రాత్రి నుంచి 29వ తేదీ మధ్యాహ్నం వరకు కురిసిన అతి భారీ వర్షానికి జల దిగ్బంధంలో గ్రామం చిక్కుకొని గ్రామస్తులను సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి అధికారులు తరలించి భోజన వసతి వైద్య సదుపాయాన్ని కల్పించారు.నాగర్కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అచ్చంపేట మండలంలోని నక్కలగండి రిజర్వాయర్ పరిధిలోని మార్లపాడు పర్యటనలో అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, పంట నష్టం, గృహ నష్టం, ప్రజల అవసరాలపై వివరాలు సేకరించారు. ముంపు నీరు తగ్గిన అనంతరం పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని డ్రైనేజీలలో పూడికతీత, చెత్త తొలగింపు, బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారి వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పనులు ప్రారంభించారు. పంట నష్టాలపై నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి, బాధితులకు సహాయం అందిస్తామని అదనపు కలెక్టర్లు హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఆహారం, నీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వచ్చే రెండు మూడు రోజులు కూడా భోజన వసతి కొనసాగించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు భయపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా తోడుగా ఉంటుందని అధికారులు భరోసా ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, విద్యుత్, రెవిన్యూ, పంచాయితీరాజ్ శాఖల అధికారులు తాహసిల్దార్ సైదులు, ఎంపీడీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ గా యడ్లపల్లి సీతారామయ్య



మధిర,అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) దెందుకూరు శ్రీ కోదండరామ స్వామి ఆంజనేయ స్వామివారి దేవస్థానం ప్రమాణ స్వీకారం మహోత్సవ ఖమ్మం ఎండోమెంట్ దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ యడ్లపల్లి సీతారామయ్య ఆలయ కమిటీ సభ్యులుగా కుంచం సతీష్ ముప్పసాని వెంకటకృష్ణ పగిడిపల్లి వెంకటేశ్వర్లు తీర్థాల రమాదేవి ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసినారు ప్రమాణ స్వీకారం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సొసైటీచైర్మన్ కోట వెంకటకృష్ణ, చావా వేణు, అయిత వెంకటేశ్వరావు. ఉట్లరాంబాబు అయిత ప్రసాద్ కర్లపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ గుర్తింపు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర) మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ఆరుగురు విద్యార్థులు ఐఐటీ మద్రాస్ నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ లో ప్రతిభ కనబరచారు. ఈ ప్రోగ్రామ్లో భాగంగా 10వ తరగతి విద్యార్థులు "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) మరియు డేటా సైన్స్" కోర్సును ఎనిమిది వారాలపాటు ఆన్లైన్ ద్వారా పూర్తి చేశారు. తదుపరి నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్కుమార్ సమక్షంలో విద్యార్థులకు అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఐఐటీ స్థాయి శిక్షణలో మెరుగైన ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం. ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం. ఇలాంటి అవకాశాలు ప్రతిభావంతమైన విద్యార్థులకు అందించాలన్నారు. జడ్చర్ల ఎంఈఓ మంజులాదేవి హెడ్మాస్టర్ మారేపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శశిధర్, మల్లికార్జున్, తాహేర్ విద్యార్థులు అంబికా, సుప్రియ జయశ్రీ, గీత, శశికుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఎం.వి.ఎస్. కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకలు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర) జిల్లా కేంద్రం లోని ఎం.వి.ఎస్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు 1, 2, 3, 4, 5, 6 మరియు 7 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఐక్యతా దినోత్సవ ర్యాలీని ప్రదర్శించిన అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.పద్మావతి మాట్లాడుతూ, "సర్దార్ వల్లభభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గం యువతకు ప్రేరణగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు.
అలాగే విద్యార్థులు దేశ ఐక్యతకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జాతీయ సమైక్యత పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి ఐక్యతా ప్రతిజ్ఞ స్వీకరించారు.ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛందసేవకులు పాల్గొన్నారు.

## 150 రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### 39 వ రక్తదానం చేసిన విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ సంతోష్ రావు





అందోల్ /మెదక్ అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర): అల్లాదుర్గం సర్కిల్ శంకరంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో 150 వ రాష్ట్రీయ ఏక్త దివస్ సందర్భంగా నిర్వహించిన మెగా రక్త దానం శుక్రవారం నిర్వహించారు.ఈ రక్త దాన శిబిరంలో రేగోడ్ మండలం టి.లింగంపల్లి కి చెందిన సామాజిక సేవకులు నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు,ఉత్తమ రక్త దాత, జర్నలిస్ట్ శాంరాయినోళ్ళ సంతోష్ రావు 39 వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ రేణుక రెడ్డి మాట్లాడుతు రక్త దానం అంటే మన తోటి వారికి ప్రదాతలుగా నిలవడం అని అన్నారు.యువత మానవ సేవ చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.రక్త దాతలు కానిస్టేబుల్ కంటేశ్వర్,ఫోటోగ్రాఫర్చాకలి శామ్,అవుటి రాములు,గొల్ల భాస్కర్,బోరంచ ఖదీర్,దూదేకుల ఆమెర్,రేగోడ్ జర్నలిస్ట్ డి.వినయ్ కుమార్,ఫోటోగ్రాఫర్ వికాస్,మర్పల్లి ఫోటోగ్రాఫర్ తుల్జారాం,సిందోల్ కానిస్టేబుల్ క్రిష్ణ,యువ నాయకులు రవి కుమార్,కృష్ణ ,రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి, టేక్మాల్ ఎస్సై రాజేష్ ,అల్లాదుర్గ్ ఎస్సై శంకర్, రేగోడ్ ఎస్సై యం.పోచయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శునకాల స్వైరవిహారం..

# ప్రజలు హడల్!

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో శునకాలు గుంపులుగా తిరుగుతూ హడలెత్తిస్తున్నాయి. దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్రయాణికు లు భయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిసాన్ దాస్ పేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్డుపై కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, పాదాచారులకు ఇబ్బందిగా మారాయి. మటన్, చికెన్ దుకాణాలు, ఫంక్షన్ హాల్ల వద్ద కుక్కల బెడద మరింత తీవ్రంగా ఉందని కిసాన్ దాస్ పేట, స్థానికులు వాపోతున్నారు. గతంలో కుక్కలు కాటు వేసి ఆస్పత్రి పాలైన ఘటనలు చాలా ఉన్నాయి. వాహనదారులు కుక్కల నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాల వేగం పెంచి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. గ్రామం లో కుక్కల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట, ప్రజలు, మండల అధికారులను గ్రామ పంచాయతీ ఈవోను కోరుతున్నారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన కు వివిధ శాఖలన్నీ సమాచారం అందించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**అమృత్ 2.0 కింద**
**జడ్చర్ల మున్సిపాలిటీ**
**మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై**
**మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో క్టోబర్ 31 ( విజన్ఆంధ్ర) అమృత్ 2.0పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో(కలెక్టరేట్) డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, సంబంధిత శాఖల అధికారులకు,మున్సిపల్ కౌన్సిలర్ లకు, వివిధ శాఖల అధికారులకు జడ్చర్ల మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్దవంతంగా చేపట్టాలని, మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు అవసరమైన సమాచారం వివిధ శాఖలు నవంబర్ 7 లోగా అందించాలని అన్నారు పట్టణ ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్లు రూపొందించవచ్చని, నూతన డేటాను ఎస్ ఆధారిత ప్లాన్లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి ప్రతిబింబించేలా అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర సదుపాయాలుప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉ ద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జడ్చర్ల పట్టణ పరిధిలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని అన్నారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమ-ర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రత్నం, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కావేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) దేశ సమైక్యత కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు మనందరం ప్రేరణగా తీసుకోవాలని పాలమూరు పార్లమెంటు ఎంపీ డీకే అరుణ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా (జాతీయ సమైక్యతా దినోత్సవం) లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" 2కే రన్ కార్యక్రమానికి అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి, ఎస్.పి. డి. జానకిలతో కలిసి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభం చేశారు. అనంతరం మాట్లాడిన ఎంపీ అరుణ మాట్లాడుతూ, "ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్ సాధనే మనందరి లక్ష్యం. అప్పుడే సర్దార్ పటేల్ ఆశయాలు నిజమవుతాయి" అని పేర్కొన్నారు. "1948 సెప్టెంబర్ 13న సర్దార్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతోనే స్వతంత్ర సంస్థానాలు భారతదేశంలో విలీనం అయ్యాయి. తెలంగాణకు కూడా 1948 సెప్టెంబర్ 17న విమోచనం లభించింది. ఆ విజయానికి పటేల్ కృషి ప్రధాన కారణం. ఆయన సమైక్యత నినాదమే ఈ రోజు మనకు స్వేచ్ఛను అందించింది" అని తెలిపారు. ప్రతి విద్యార్థి, యువకుడు పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులను ఎదుర్కోవడానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్లే భారతదేశం సమైక్యంగా ఉందన్నారు. దేశ సమగ్రత, స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆ మహనీయుని స్ఫూర్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్టేడియం గ్రౌండ్ నుంచి ప్రారంభమైన రన్ ఫర్ యూనిటీ 2కే రన్ అంబేద్కర్ సర్కిల్, అశోక్ టాకీస్, ఓల్డ్ బస్ స్టాండ్, క్లాక్ టవర్ వరకు కొనసాగింది. దేశభక్తి నినాదాలు, జై భారత్ ఘోషలతో రన్ మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. ప్రత్యేక ఆకర్షణగా ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల ఆటపాటలు, దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ రన్‌లో జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, యూత్ కోఆర్డినేటర్ కోటా నాయక్, విశ్వవిద్యాలయ విద్యార్థులు, ప్రభుత్వ–ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంసెట్ , నీట్ ఎంట్రెన్స్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్ ఎంట్రెన్స్ పరీక్ష లకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్లు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాలుర కళాశాలలో పంపిణీ చేశారు. పయనీర్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ప్రభుత్వ బాలుర , బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పయనీర్ పేరుతో ఎప్సెట్ , నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఉచిత కోచింగ్ అందజేస్తున్నారు. అందుకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్ ను ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో పయనీర్ కార్యక్రమం ద్వారా కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ భవిష్యత్తు బాగుండాలంటే అనవసర విషయాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి వ్యాపకాలు చేయకుండా మంచిగా చదువుకోవాలని , ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సంవత్సరం పాటు కష్టపడి చదివితే ఇక భవిష్యత్తు మీదే అన్నారు. పాత పరీక్ష పేపర్లతో ప్రాక్టీస్ చేయాలని, అలా చేస్తే పరీక్ష విధానం సులువుగా అర్థం అవుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడిన వారందరికీ సముచితస్థానం కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరి కి సముచిత స్థానం లభిస్తుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా గోనెల శ్రీనివాస్ శుక్రవారం అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్ష పదవిని స్వీకరించిన గోనెల శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అభినందిస్తూ మాట్లాడారు, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం ఇస్తుందన్నారు. సీనియర్ నాయకులు ఉన్నా కూడా యువతను ప్రోత్సహించాలనే దృక్పథంతో గోనెల శ్రీనివాస్‌కి ఈ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. నిజాయితీతో, చిత్తశుద్ధితో పనిచేసే నాయకుడు గోనెల శ్రీనివాస్ ని ఎమ్మెల్యే ప్రశంసించారు. అలాగే, మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా సంఘం చురుకుగా పనిచేయాలని సూచించారు. చెరువులపై ఆధారపడిన మత్స్యకారుల ఆదాయవృద్ధి, మార్కెట్ విస్తరణ, ఉపాధి సృష్టిలో సంఘం కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామాల వరకు సంక్షేమ



పథకాలు సక్రమంగా అమలు చేయడంలో నాయకులు, సంఘ ప్రతినిధులు ముందుండాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్, మైత్రి యాదయ్య, శరత్, ప్రవీణ్ కుమార్, రామకృష్ణ ముదిరాజ్, స్వరూప, రంజిత్ కుమార్, లింగం నాయక్, తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన అధికారులకు ఘనంగా సన్మానం చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) పదవీ విరమణ పొందుతున్న అధికారులకు ఘనంగా సన్మాన కార్యక్రమం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన జిల్లా సహకార అధికారి, ఇన్‌ఛార్జి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి, గృహనిర్మాణ శాఖ పి.డి. వైద్యం భాస్కర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పి.డి. శారదలను జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొని అధికారులను శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ "పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులు తమ విధుల్లో ఉన్నంతకాలం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల అమల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచారు. వారి కృషి జిల్లా అభివృద్ధికి దోహదపడింది" అని ప్రశంసించారు. అలాగే, "పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవిస్తూ, తమ అనుభవంతో ఆయా శాఖలకు మార్గదర్శకులుగా కొనసాగాలని కోరుకుంటున్నాం" అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ప్రణాళిక అధికారి రవీందర్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఏ.డి. శ్రీనివాస్, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, కలెక్టరేట్ ఏ.వో సువర్ణ రాజ్, తదితర అధికారులు పాల్గొని సన్మానించారు. జిల్లా యంత్రాంగం తరపున అధికారుల కృషిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

## పదవి విరమణ చేసిన హెడ్ బిబికానిస్టేబుల్ కు ఘనంగా వీడ్కోలు !

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర)నారాయణపేట జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన జి. బ్రహ్మానంద రెడ్డి 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొని రిటైర్మెంట్ అవుతున్నందున లిజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌లి ఆర్ముడు రిజర్వ్ పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ ను, కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అనేది తప్పనిసరి అని ప్రతి ఒక్కరికి రిటర్మెంట్ తప్పదని, విధినిర్వహణలో అంకితభావంతో పని చేసిన సేవలను మరువమని, రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వర్తిస్తారని ఇకనుండి రిటైర్మెంట్ తర్వాత కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. పదవి విరమణ పొందిన పోలీసు కుటుంబానికి జిల్లా పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐ లు శివశంకర్, మద్దయ్య, శ్వేత, శిరీష, పదవి విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు భార్య రాజామణి, కొడుకులు మధుసూదన్ రెడ్డి, మహేష్ కుమార్ రెడ్డి,కూతురు, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్, కుషాయిగూడ పోలీస్ ల2కె రన్ హజరైన...ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర , పాపులర్ సింగర్ సాహితి

మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర అక్టోబర్ 31 :ఉక్కు మనిషి, స్వాతంత్ర సమరయోధుడు,భారతదేశపు మాజీ ఉప ప్రధానమంత్రి, భారతదేశపు తొలి హోం శాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పుర స్కరించుకుని శుక్రవారం 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. కుషాయిగూడ ఏసీపీ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 2 రన్ కార్యక్రమంలో నేరేడ్మెట్,కుషాయి గూడ, పోలీస్ లు 'రన్ ఫర్ యూనిటీ' నినాదంతో రాధిక చౌరస్తా నుండి రాచకొండ సిపి ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంట ర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర , పాపులర్ సింగర్ సాహితి తదిత రులు హజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్ల భాయ్ పటేల్ దేశంలో 560 సంస్థానాలకు పైగా భారత దేశంలో విలీనం చేసి, స్వతంత్ర అనంతరం బిస్మార్క్ ఆఫ్ ఇండియాగా పేరు పొంది స్వతంత్రానికి పూర్వం 1928 సంవత్స రంలో బార్డోలి సత్యాగ్రహంలో పాల్గొని 'సర్దార్' అనే బిరుదుని సంపాదించిన గొప్ప వ్యక్తి అన్నారు.దేశ పౌరులు ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్, కుషాయిగూడ పరిధిలోని సిటిజన్స్, యూత్, విద్యార్థులు, పోలీసు సిబ్బంది సుమారు 300 మంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు తక్షణ సాయం అందిస్తాం

**ఇండ్లకు నష్టం జరిగితే రూ. 15వేలు, మృతులకు రూ. 5లక్షలు**
**కబ్జాల విషయంలో కఠినంగా వ్యవహరించాలి**
**ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**
**వరంగల్ నగరంలో ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే**




హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర) : వరద ముంపు ప్రాంతాల్లో బాధితులకు తక్షణమే సహాయం అందించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ల్ భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లతో కలసిరాష్ట్రస్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. అలాగే వరదలు, భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రాంతాల్లో స్థానికంగా పర్యటించి ప్రజలను నష్టము గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూక్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని కలెక్టర్ లకు సూచించారు. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించుకోవాలన్నారు.

ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలన్నారు. తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలని, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వద్దు అని చెప్పారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకుంటుందని అన్నారు. ముంపు ప్రాంతాల్లోతాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

అధికారులలోసమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నాలాల కబ్జాలను తొలగించాల్సిందేనని, వాటి వెనుక ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దు అన్నారు. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాల్సిందేనని చెప్పారు. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు సంబధించి వివరాలు సేకరించాలని, అలాగే పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం అందించాలని, ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు వేయాలన్నారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని ఆదేశాలు ఇచ్చారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని, ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దని, క్షేత్రస్థాయిలో ఒక కో–ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పనిచేయాలన్నారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైందని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండని, కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేయాల్సిందేనని ఆదేశాలు ఇచ్చారు.

# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తారుఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 31:శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని ప్రతి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తారని ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శు క్రవారం సుమారు 5 కోట్ల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ లకు సూచించారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న డివిజన్లను కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తానన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటుగా నేతలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ జీవితం మార్గదర్శకం

**ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని ర్యాలీ**
**ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇందిరా భవన్ నుండి పాత బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీగా తరలివెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు ఇందిరా భవన్లో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి,మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఇందిరా గాంధీ అమర్ రహే.. మా.. బేటా కా బలిదాన్ యాది కరే గా హిందుస్థాన్.. కాంగ్రెస్ పార్టీ..జీవన్



రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ స్వతంత్ర్యం అనంతరం దేశం కోసం దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణాలు త్యాగం చేసింది. ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారని,పాకిస్తాన్తో ముప్పు వాటిల్లకుండా ఇందిరా గాంధీ రాజ్యాంగ నీతితో పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చీల్చి, దేశంలో శాంతి నెలకొల్పారని అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి, సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చారని,దున్నే వాడిదే భూమి అని యాజమాన్య హక్కులు కల్పించారని, ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరమ్మదే,ఇందిరా గాంధీ అమలు చేసిన పథకాలు నేటి ప్రభుత్వాల పథకాలకు బాటలు వేశాయని,కుల వృత్తిలపై హక్కులు,ఆధిపత్యం కల్పించారని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అంటే ఇందిరమ్మ రాజ్యం స్థాపన అని, తాగటానికి నీళ్లు లభించని ప్రాంతంలో శ్రీరామ్ ప్రాజెక్ట్ నిర్మించి, సస్యశ్యామలం చేశారని,పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు చేశారని అన్నారు. తల్లి బాటలో నడిచిన తనయుడు రాజీవ్ గాంధీ..ప్రపంచ శాంతి కోసం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు త్యాగం చేశారని,కుల మతాలకు అతీతంగా యావత్ జాతిని ఏకాటిపైకి తీసుకు వచ్చేందుకు రాహుల్ గాంధీ భారత జో డో యాత్ర నిర్వహించారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ పార్టీ ఆశయాలు అందరికీ మార్గదర్శకం. దేశ సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ నీ ప్రతి భారతీయ పౌరుడు స్మరించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన టిఆర్ఎస్ నాయకులు



వరంగల్ జిల్లా ప్రతినిధి.అక్టోబర్31(విజన్ ఆంధ్ర) : వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని గ్రామాలలో కురిసిన అకాల వర్షాలకు పంటలు భారీగా నష్టం కలుగగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి తదనంతరం తాహసిల్దార్ కి మెమోరండం సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఎకరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి,పట్టణ అధ్యక్షులు గోధుమల.మధు సుదన్,మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్మండ్ల.యెలెందేర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దుగ్యాల మాధవ రావు,మారిపట్ల.సురేష్,మాజీ సర్పంచ్ పొనుగొటి.భాస్కర్ రావు,పెంచాల కుమార స్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ ఎరుగొండ వేణుగోపాల రావు,మండల యూత్ చందర్ రావు,కౌన్సిలర్ శ్రీను,గ్రామ అధ్యక్షులు మంద.నరసయ్య, ఉప్పలయ్య,తిరుపతి. సురేష్,చిట్యారి. శ్యామ్, సాయన్న, సురేష్,నవీన్,కృష్ణ,పిట్టల.రాజు, ఎండ్.రహీం,సందీప్,వీరేందర్,వీరన్న,బాబు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్రాలతో జీవించినప్పుడే రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులకు అర్థం

**– జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్,మానిటరింగ్ మెంబర్లు అయిండ్ల శశికాంత్, బాల శంకర్ కృష్ణ**



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండల కేంద్రంలో... శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది... మానవ హక్కులు కుల వివక్ష స్వేచ్ఛ అంటరానితనం సమానత్వం అసమానతలు లేని సమాజం అందరి విశ్వాసాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా... ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అయ్యిండ్ల శశికాంత్...బాల శంకర్ కృష్ణ లు మాట్లాడుతూ... ఒక వ్యక్తి హుందాగా గౌరవప్రదంగా ఇలాంటి ఒత్తిడి లేకుండా... స్వేచ్ఛగా సంతోషంగా నిర్భయంగా ఆనందమేంది స్వేచ్ఛ జీవించడాన్ని మానవ హక్కులు అంటారని...అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేశ్వరి, ఎస్సై గౌతమ్, ఎంపీడీవో శోభన, ఆర్ ఐ విలాస్, జిపిఓ సావిత్రి, గ్రామ సెక్రెటరీ సతీష్, అంగన్వాడి ఆశ వర్కర్లు గంగమ్మ ,అంజలి, మాజీ సర్పంచ్ దేవిదాస్, గ్రామస్తులు అశోక్ అనిల్ రెడ్డి, రాజిరెడ్డి, సోమన్న, స్వామి, శరత్ బాబు, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వందశాతం సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపల్స్, సంక్షేమ శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో వందశాతం విద్యార్థుల హాజరు, పరీక్షల్లో ప్రగతి, విద్యా ప్రమాణాల పెరుగుదలకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం, కళాశాల వారీగా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా సంప్రదించి హాజరు శాతం మెరుగుపరచాలని, సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా నాణ్యతతో పాటు ప్రతి కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సంక్షేమ శాఖ అధికారులు సునీత, రాజలింగు, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతా యాత్ర

చిగురుమామిడి,అక్టోబర్31 (విజన్ ఆంధ్ర):సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఐక్యతా యాత్ర (వాంక్ ఫర్ యునిటీ) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గ్రామంలోని వీస్డమ్ హై స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.సుమారు 350 మంది విద్యార్థులు ఐక్యత, జాతీయ ఏకత అనే సందేశాలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చిగురుమామిడి పోలీస్ అధికారులు తెలిపారు. జాతీయ భద్రత చట్టసూక్షణ ప్రజా అవగాహన ఐక్యత అనే విలువలను ప్రతిబింబించే ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో విశేష స్పందనను రేకెత్తించింది.

## ముంపుతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలి

**పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలి**
**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 ( విజన్ ఆంధ్ర ): వరంగల్ : భారీ వర్షాల కారణంగా ఏర్పడిన వరదముంపుతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం శివనగర్ తమ్మెర భవన్ లో జరిగిన సీపీఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి కందిక చెన్నకేశవులు అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని, లోతట్టు కాలనీల ప్రజలను ఆదుకునేందుకు తక్షణం ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అలాగే జిల్లాలో వర్షాలు, వరదలతో వేల ఎకరాలలో పంటలు దెబ్బ తిన్నాయని,పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేతికొచ్చే సమయంలో పత్తి, మొక్కజొన్న, వరి పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వరంగల్ ముంపుకు శాశ్వత పరిష్కారంకై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.స్మార్ట్ సిటి, హెరిటేజ్ సిటీగా ప్రకటించిన కేంద్రం ప్రకటనలకే పరిమితం అయింది తప్ప నిధుల కేటాయింపులో సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ వస్తున్నదని విమర్శించారు.గతంలో వరంగల్ ను రెండవ రాజధానిగా చేస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు నగరాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రతీ ఏటా కాలనీలు నీట




మునుగుతున్నా గత ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం కోసం నిధులను కేటాయించలేదని, దాంతో అదే పరిస్థితి ప్రతి ఏటా పునరావృతం అవుతున్నదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా ముంపు ప్రాంతాల శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, అందుకు రూ. 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా నాయకులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్,అక్కపెల్లి రమేష్, తోట చంద్రకళ, జి.మునీశ్వరుడు,గుండె బద్రి, సంగి ఎలేందర్, టి. రహేలా, జన్ను రవి,విజయ, రమేష్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సేవలు మరువలేనివి

**బోథ్, పట్టణ ఆటో యూనియన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (విజన్ ఆంధ్ర) :బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సేవలు వెలకట్టలేనివి అని శుక్రవారం బోథ్ మండల ఆటో యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ అధ్యక్షులు షేక్ అలీ ఉపాధ్యక్షులు దాసరి పురుషోత్తం సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ లను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వెంకటేశ్వర మందిర్ నుండి చించోలి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలను ఉమేష్ సమకూర్చిన జెసిబి సౌజన్యంతో కన్జర్వేషన్ సొసైటీ ముందుండి తొలగింపజేయడం చాలా మంచి విషయమని తెలిపారు. ముఖ్యంగా దట్టంగా పెరిగిన పొదలను తొలగించడం ద్వారా కొంతవరకు ప్రమాదాలను నివారించినట్లు అయిందని వారి పేర్కొన్నారు. మునుముందుగా భవిష్యత్తులో ఇటువంటి సమాజ హితమైన కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఇంతియాజ్, కోశాధికారి నౌషద్, షాగీర్ అహమద్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలపై విరుచుకుపడుతున్న తుపాన్లు



హైదరాబాద్ బ్యూరో చీఫ్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర ): అక్టోబర్?, నవంబర్? నెలల్లోనే అధికం తెలుగు రాష్ట్రాలపై ఇటీవల కాలంలో తుపాన్?లు విరుచుకు పడుతున్నాయి. ఫలితంగా పలుచోట్ల వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి, పంట నష్టం జరుగుతోంది. కొన్నిసార్లు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోంది. అయితే తుపానులు ఏ నెలల్లో ఎక్కువగా సంభవిస్తుంటాయి? ఆ నెలల్లోనే ఎందుకు వస్తున్నాయి? తదితర విషయాలపై వాతావరణ శాస్త్రవేత్తలు ఏం చెబుతున్నారంటే?

ఆ రెండు నెలల్లోనే ఎక్కువగా : తీవ్ర తుపాన్లు ఎక్కువగా వర్షాకాలం ముగిసి, శీతాకాలం ప్రారంభమైన తర్వాత అక్టోబరు, నవంబరు నెలల్లోనే తెలుగు రాష్ట్రాలపై విరుచుకుపడుతున్నాయి. తాజాగా 'మొంథా' ప్రభావం తీవ్రంగానే ఉండగానే, వచ్చే నెల 4వ తేదీన బంగాళాఖాతంలో అండమాన్ ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నట్లుగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం 1970 నుంచి 2025 మధ్యకాలంలో ఇంతవరకు 31 తీవ్ర తుపాన్లు ఆంధ్రప్రదేశ్?లో తీరాన్ని తాకితే, వాటిలో 23 అక్టోబరు, నవంబరు నెలల్లోనే ఏర్పడటం విశేషం. వీటిలో 9 అక్టోబరు, 14 నవంబరు నెలల్లో సంభవించాయి. అంటే ఆ రెండు నెలల్లోనే ఎక్కువగా తుపాన్లు ఏర్పడుతున్నాయి.

ఆ నెలల్లోనే ఎందుకు? : జూన్ నుంచి సెప్టెంబరు వరకూ కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదలు, నదుల నుంచి వచ్చే మంచి నీరు బంగాళాఖాతంలోని ఉప్పునీటితో అధికంగా కలవడం కారణంగా సముద్ర ఉష్ణోగ్రతల్లో తేడాలు వస్తాయి.హిమాలయాల నుంచి నిరంతరం ప్రవహించే గంగ, బ్రహ్మపుత్ర వంటి హిమానినదుల నుంచి పెద్దఎత్తున మంచినీరు బంగాళాఖాతంలో కలుస్తుంటుంది. సాధారణంగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలో సముద్ర ఉష్ణోగ్రతల్లో ఏర్పడే వ్యత్యాసాలతో అల్పపీడనాలు ఏర్పడి అవి వాయుగుండాలు, తుపాన్లుగా మారతున్నాయి. కానీ అక్టోబరు, నవంబరు మాసాల్లో ఏర్పడే అల్పపీడనాలు తీవ్ర వాయుగుండాలు, అతి తీవ్ర తుపాన్లుగా రూపాంతరం చెందడం వల్ల పెనుగాలులు వీచి కుంభవృష్టి కురిసి, నష్టాలు అధికంగా ఉంటున్నట్లుగా ఐఎండీ శాస్త్రవేత్త శ్రావణి వివరించారు.తీవ్ర వాయుగుండాలుగా, అతి తీవ్ర తుపాన్లుగా : బంగాళాఖాతం మహాసముద్రంలో ఏర్పడే అల్పపీడనాలకు పసిఫిక్, అట్లాంటిక్ మహా సముద్రాలపై గాలుల్లో ఏర్పడే అస్థిరతతో సంబంధం ఉంటుంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాల మధ్య అట్లాంటిక్ మహాసముద్రంపై గాలుల్లో అస్థిరత అధికంగా ఉన్నప్పుడు ఆ ప్రభావమనేది ఇటు హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంపైనా కనిపిస్తుంది. వర్షాకాలంలో నైరుతి రుతుపవనాల వల్ల దక్షిణ భారతదేశంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. సెప్టెంబరు 3వ వారం నుంచి వీటి ఉపసంహరణ అనేది ప్రారంభమవుతుంది. అక్టోబరు రెండోవారం నుంచి ఈశాన్య రుతుపవనాలతో అటు తమిళనాడు, ఇటు దక్షిణ కోస్తాంధ్ర, తెలంగాణల్లో వాన జల్లులు కురుస్తుంటాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలోనే తూర్పు గాలుల్లో అస్థిరత అధికంగా ఉంటుంది. ఈ సమయంలో బంగాళాఖాతం మహాసముద్రంలో ఏర్పడే అల్పపీడనాల తీవ్రత పెరిగి తీవ్ర వాయుగుండాలు, అతి తీవ్ర తుపాన్లుగా మారుతున్నాయి.

## ఘనంగా షేక్ రహ్మత్ అలీ పదవీ విరమణ



మల్కాజిగిరి, విజన్ ఆంధ్ర మల్కాజిగిరి ,అక్టోబర్ 31: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ లో రికార్డు అసిస్టెంట్ గా పని చేసిన షేక్ రహ్మత్ అలీ పదవీ విరమణ కార్యక్రమం కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది.సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీపీ ఆర్ ఓ స్వర్ణలత, డిప్యూటీ ఈఐఈ నాగాంజలి హాజరయ్యారు.

ఈ సందర్భంగా షేక్ రహమత్ ఆలీ చేసిన సేవలను వారు కొనియాడారు. నిబద్ధత, నిస్వార్థత, విధుల పట్ల చిత్తశుద్ధి, ఆయన నిర్వహించిన బాధ్యతలు శ్లాఘనీయం అన్నారు. అలాగే, వారి శేష జీవితం ఆరోగ్యంగా ప్రశాంతంగ సాగిపోవాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షేక్ రహమత్ అలీ మాట్లాడుతూ ఐఅండ్ పీ ఆర్ డిపార్ట్మెంట్ లో అనేక జిల్లాలలో సేవలు చేసే అవకాశం తనకు దక్కడం తన అదృష్టంగా భావిస్తు న్నానని తెలిపారు. ఇందుకు తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా షేక్ రహమత్ అలీని పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవత సుధాకర్ గజల్ ఆలాపన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, పాత్రికేయులు, షేక్ రహమత్ అలీ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు**

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో అక్టోబర్ 31 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,చర్ల పద్మ,ఎండి చాంద్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,అహ్మద్



అలీ,అష్రాఫ్,వంగల విద్యా సాగర్,చింతల కిషన్,రాజిరెడ్డి,షబానా మహమ్మద్,జ్యోతిరెడ్డి,బషీర్,ఖాదీ,హసీనా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో పెరుగుతున్న వరద ప్రవాహం

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**

విజయవాడ,అక్టోబర్31 : కృష్ణానదిలో వరద ప్రవాహం గంట గంటకు పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతం ఇన్ఫ్లో, ఔట్ఫ్లో రెండూ సమానంగా ఉండి భారీ నీటి ప్రవాహం కొనసాగుతోంది. తాజా వివరాల ప్రకారం, బ్యారేజ్ వద్ద ఇన్ఫ్లో, ఔట్ఫ్లో రెండూ 5,38,867 లక్షల క్యూసెక్కులుగా నమోదయ్యాయి. పరిస్థితిని సమీక్షిస్తున్న అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ, కృష్ణా నదిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరీవాహక ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. లోతట్టు ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, నంద్యాల జిల్లాల్లో రోడ్డు రవాణా అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు వరద ప్రభావిత మండలాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, వచ్చే 24 గంటల్లో కూడా కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరద పరిస్థితి కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజలు అధికారుల సూచనలు పాటించి, అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ విభాగం విజ్ఞప్తి చేసింది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.